# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

/manamnews
www.manamnews.com

అమరావతి
శనివారం
26-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 232
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM


శ్రావణ మాసం, శనివారం, తిథి : దశమి తె.02.02 వరకు, నక్షత్రం: జ్యేష్ఠ, ఉ:08.37 వరకు, వర్జ్యం: ఉ.05.45-07.16 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.44-08.34 వరకు, రాహుకాలం: ఉ.09.11-10.44 వరకు



## ఒడిశా రైలు దుర్ఘటన..

కీలక వివరాలు వెల్లడించిన సీబీఐ 4



36.12 లక్షల గిరిజన కుటుంబాలకు రూ.11,548 కోట్లు పంపిణీ

# గిరిజనుల అభివృద్ధికి కృషి

- నాలుగేళ్లుగా అనేక కార్యక్రమాల అమలు
- దోపిడీ నుంచి గిరిజనులను రక్షించే ప్రయత్నం
- గిరిజన వర్సిటీ కోసం కోసం 834 కోట్ల ఖర్చు
- విద్యావైద్యరంగాల్లో వారికి అనేక కార్యక్రమాలు అమలు
- గిరిజన వర్సిటీ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం జగన్

**విజయనగరం, ఆగస్టు 25 (మనం న్యూస్):**

తరాలుగా అభివృద్ధిలో వెనకుబడిన గిరిజనుల అభివృద్ధి కోసం నాలుగేళ్లుగా అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు సీఎం జగన్ పేర్కొన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. దోపిడీ నుంచి గిరిజనులను రక్షించే ప్రయత్నం చేస్తున్నామని సీఎం అన్నారు. విద్యారంగంలో మార్పులు తీసుకొచ్చి మూడో తరగతి నుంచే సబ్జెక్ట్ టీచర్లను నియమిస్తున్నట్టు జగన్ తెలిపారు. ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందించామని వివరించారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు విద్యాదీ వెన, వసతిదీ వెను, విదేశీ విద్యకు నిధులు భారీగా కేటాయిస్తూనే పూర్తి స్థాయి ఫీజు రియింబర్స్‌మెంట్ చేస్తున్నట్టు చేస్తున్నట్టు పేర్కొన్నారు. విజయనగరం జిల్లా ..మిగతా 2లో





# మన భూభాగాన్ని చైనా లాక్కుంది

- ఆక్రమణలపై అబద్దాలు చెబుతున్న మోడీ
- లడఖ్ వ్యూహాత్మక ప్రదేశం
- కార్గిల్ యుద్దస్మారకం వద్ద రాహుల్
- లడఖ్‌లో ఆదానీకి భూములు కట్టబెట్టే కుట్ర
- ప్రజలే దీనిని అడ్డుకోవాలి : రాహుల్

న్యూఢిల్లీ, ఆగస్టు 25 : భారత భూభాగాన్ని చైనా ఆక్రమించుకున్న విషయాన్ని దాచి పెడుతున్నారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇందులో నిజాలు దాస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. చైనా భూమిని ఆక్రమించలేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్తున్నదంతా అబద్ధమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. మన భూమిని చైనా సైన్యం ఆక్రమించిందని చెప్పారు. ఆయన కార్గిల్‌లో శుక్రవారం నిర్వహించిన సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధ వీరుల స్మారక కేంద్రం వద్ద అమరులకు నివాళులర్పిస్తారు. లడఖ్ వ్యూహాత్మక ప్రదేశం. ఒక విషయం సుస్పష్టం. భారత దేశ భూమిని చైనా ఆక్రమించుకుంది. చైనా ఒక అంగుళం భూమినైనా ఆక్రమించుకోలేదని ..మిగతా 4లో



## ప్రధాని మోదీకి గ్రీస్ పురస్కారం

- పర్యటనలో కీలక నిర్ణయాలు
- ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంపైనా దృష్టి సారించాం
- భారత్, గ్రీస్‌ల మధ్య నైపుణ్య వలసలను సులభతరం చేసేందుకు ఒక ఒప్పందం

## బ్రిక్స్ నేతలకు మోడీ ఖరీదైన బహుమతులు

భారతీయ సంస్కృతి ప్రతిబింబించే నమూనాలు



## భారత్-చైనా సంబంధాలు బలపడాలి

- అప్పుడే శాంతి నెలకొంటుంది
- చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్

వివరాలు.. 4లో



4

## ఎన్సీపీలో చీలిక రాలేదు

- అజిత్ పవార్ ఇప్పటికీ మావాడే
- శరద్‌పవార్ సంచలన వ్యాఖ్యలు



4

## కేజ్రీవాల్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ

- మోదీ డిగ్రీపై వ్యాఖ్యల కేసు..
- ఈ కేసులో సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగ పరిచారంటూ కేజ్రీవాల్‌కు రూ.25 వేలు జరిమానా
- అవమానకర వ్యాఖ్యలు చేశారని గుజరాత్ వర్సిటీ వీరిపై పరువు నష్టం దావా

### మంచిమాట

వాక్కు అదుపులో ఉన్న మనిషికి సర్వగుణాలు చేతిలో ఉంటాయి.. కోరికల గుర్రాల్ని అదుపు చేయగల శక్తి అలాంటి వారికి లభిస్తుంది...

శుభోదయం

# ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి సుప్రీం నోటీసులు

- ఓబులాపురం మైనింగ్ కేసులో సీబీఐ నమోదు చేసిన అభియోగాలను కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు
- హైకోర్టు తీర్పుతో సుప్రీంలో సీబీఐ సవాల్
- ప్రస్తుతం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా శ్రీలక్ష్మి




**న్యూఢిల్లీ/అమరావతి, ఆగస్టు 25 (మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. అనంతపురం జిల్లాలోని ఓబులాపురం మైనింగ్ కంపెనీకి 2007లో అక్రమంగా గనులు కేటాయించారని శ్రీలక్ష్మిపై సిబిఐ కేసులు నమోదు చేసింది. సిబిఐ కోర్టులో ఆమెకు వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టును శ్రీలక్ష్మి ఆశ్రయించారు. ఆమె పిటీషన్‌ను విచారించిన తెలంగాణ హైకోర్టు శ్రీలక్ష్మిపై ఉన్న అభియోగాలను కొట్టివేస్తూ ..మిగతా 2లో

# 40వేల కోట్ల ఇసుక దోపిడీ

- వ్యవస్థలను సర్వనాశనం చేసిన జగన్
- మీడియా సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- ఇసుకను నల్లబజారులో అధిక రేటుకు అమ్ముకుంటున్నారు
- దోపిడీదారుల నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవాలి
- టిడిపి అధినేత చంద్రబాబు వెల్లడి



**అమరావతి, ఆగస్టు 25 (మనం న్యూస్):** వైసీపీ నేతలు ఎక్కడ చూసినా ఇసుక దోపిడీ చేస్తున్నారని.. సీఎం జగన్ ఏకంగా రూ.40వేల కోట్ల ఇసుక దోపిడీకి పాల్పడినట్లు టీడీపీ అధినేత చంద్రబాబు సంచలన ఆరోపణలు చేశారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి తీవ్ర ఆరోపమలు చేశారు. 2022 నుంచి పూర్తిగా వైకాపా నేతలకే ఇసుక దందా అప్పగించారని విమర్శించారు. ఇసుకలో వాటాల కోసం విచ్చలవిడిగా వ్యవహరించారు. నిబంధనలు ఉల్లంఘించారు.. వ్యవస్థలను నాశనం చేశారన్నారు. ఎన్జీటీ, సుప్రీంకోర్టు తీర్పును కూడా పట్టించుకోకుండా తవ్వకాలు చేస్తున్నారన్నారు. ఇసుక రీచ్‌లలో ఒక మీటర్ కంటే ఎక్కువ లోతు తవ్వకూడదు. నీరు ఉన్న చోట ఇసుకను తవ్వకూడదనే ..మిగతా 2లో



# రోవర్‌కు ర్యాంప్ సాయం

- చంద్రయాన్-3 నుంచి మరో కొత్త వీడియో
- జాబిల్లిపై 8 మీటర్లు ప్రయాణించిన రోవర్..
- రోవర్‌లోని అన్ని పేలోడ్లు పని చేస్తున్నాయి
- ఇస్రో ప్రకటన



## నేడు బెంగళూరుకు ప్రధాని మోడీ

ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించేందుకే ప్రధాని పర్యటన

వివరాలు.. 4లో

# వైభవంగా వరలక్ష్మీవ్రతం

భారీగా తరలి వచ్చిన మహిళా భక్తులు



వివరాలు.. 2లో



## 28న ఇసిని కలవనున్న బాబు

రాష్ట్రంలో ఓటర్ల జాబితాలో అక్రమాలపై సాక్ష్యాధారాలతో సహా చంద్రబాబు ఫిర్యాదు

వివరాలు.. 2లో

# నేను ఊహించలేదు..

- సీడబ్ల్యూసీ మెంబర్‌గా ఎంపికైన రఘువీరారెడ్డి
- కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు రఘువీరారెడ్డికి సాదర స్వాగతం
- నా సేవలు మరింత విస్తృతం చేస్తా : రఘువీరారెడ్డి



**అనంతపురం, ఆగస్టు 25 (మనం న్యూస్):** సీడబ్ల్యూసీ మెంబర్‌గా ఎంపికయ్యాక తొలిసారి మడకశిర వెళ్లిన మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డికి ఘనస్వాగతం లభించింది. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు రఘువీరారెడ్డికి సాదర స్వాగతం పలికారు. బాణాసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్‌లో కీలక పదవి దక్కించుకున్న రఘువీరారెడ్డికి అభినందనలు తెలిపారు. ఇక, ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. కాంగ్రెస్‌లో కీలక పదవి లభిస్తుందని తాను ఊహించలేదన్నారు సీడబ్ల్యూసీ మెంబర్‌గా ఎంపికైన రఘువీరారెడ్డి. నాలుగేళ్లుగా స్వగ్రామంలో వ్యవసాయం చేసుకుంటున్న తనకు పార్టీ పెద్ద బాధ్యత అప్పగించడం సంతోషంగా ఉందన్నారాయన. పార్టీని మరింతగా బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశా.. నా సేవలు మరింత విస్తృతం చేస్తా అన్నారు.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ పెద్దలందరినీ కలుపుకొని ముందుకెళ్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తల అభిప్రాయం మేరకే రాజకీయం చేస్తానని ప్రకటించారు. దేశవ్యాప్తంగా ఉన్న ..మిగతా 2లో

# గిరిజనుల అభివృద్ధికి కృషి





(మొదటిపేజీ తరువాయి)

చినమేడపల్లిలో గిరిజన యూనివర్సిటీకి కేంద్రమంత్రి ధర్మేందప్రధా న్‌తో కలిసి సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. 2వేల కోట్ల రూపాయలతో ఈ విశ్వవిద్యాలయాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. గత ప్రభుత్వం హయాంలోనే ఈ యూనివర్శిటీకి ఒకసారి శంకుస్థాపన చేశారు. ఇప్పుడు రెండోసారి సీఎం జగన్ ప్రభుత్వం ఆధ్వర్యంలో శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. రా య్‌పూర్ నుంచి విశాఖ వరకు ఆరులైన్ల రోడ్డు ఏర్పాటవుతుందన్నారు. పేదలకు సొంత ఇళ్ల అందివ్వాలన్న ఆశయంతో కేంద్రం లక్షా 20వేల కోట్లు ఖర్చు పెడుతున్నారు. కేంద్రరాష్ట్రాల్లో ఏ పార్టీ ప్రభుత్వాలు అధికా రంలో ఉన్నా అభివృద్ధి కోసం కలిసి పని చేస్తున్నామన్నారు. ఏపీ ప్రభు త్వం కూడా విద్యలో మార్పులు చేసిందని తెలిపారు. బైలింగ్వల్ పాఠ్య పుస్తకాలు ప్రస్తావించారు. అల్లూరి సీతారామరాజు నడిచిన పవిత్ర నేల పై గిరిజన యూనివర్శిటీ ఎందరో గిరిజనులకు భవిష్యత్ ఇస్తుందని ఆకాంక్షించారు. అంతర్జాతీయ కోర్సులు ప్రవేశ పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తామన్నారు. విజయనగరం జిల్లా మెంటాడ, దత్తిరాజేరు మండలాల్లో 561.88 ఎకరాల్లో గిరిజన యూనివర్శిటీని ఏర్పాటు చేయ నున్నారు. దీనికి ఇవాళ శంకుస్థాపన జరిగింది. దీని కోసం 834 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టబోతున్నారు. విభజన హామీల్లో ఈ విశ్వవిద్యాలయం ఏర్పా టు ఒకటి. గత ప్రభుత్వం హయాంలోనే ఒకసారి శంకుస్థాపన చేశారు. రాబోయే రోజుల్లో ప్రపంచంతో పోటీ పడేలా గిరిజనులు తయారు కావా లనే ఉద్దేశంతో గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు చేసినట్టు సీఎం జగన్ పేర్కొన్నారు. గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు చేసిన ప్రధానమంత్రికి జగన్ కృతజ్ఞతలు చెప్పారు. కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజీ, పాడేరులో ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు జగన్. భోగాపురంలో అంతర్జా తీయ విమానాశ్రం ఏర్పాటవుతోందన్నారు. ఏజెన్సీలో ఉండే సచివాల యాల్లో వలంటీర్లంతా గిరిజనులేనన్నారు. గత ప్రభుత్వం విభజన హామీలో ఒకటైన సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ అంశాన్ని గాలికొదిలేస్తే, ప్రత్యేక చొరవ తీసుకుని రాష్ట్రంలో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తోంది. విశాఖపట్నంరాయగడ జాతీయ రహదారికి సమీపంలో, విశాఖహౌరా రైల్వేలైన్ లోని విజయనగరం, గజపతి నగరం, బొబ్బిలి రైల్వేస్టేషన్లకు అందుబాటులో ఉండేలా, సమీపంలోనే భోగాపురం అంతర్జాతీయ ఎయిర్ పోర్టు ఉండేలా యూనివర్సిటీకి భూకేటాయింపులు చేశారు. వర్సిటీకి అవసరమైన భూమి, విద్యుత్, నీటి సరఫరా వంటి రోడ్డు కనెక్టివిటీని జగన్ ప్రభుత్వంసమకూర్చింది. రాష్ట్రంలో ఈ సెంట్రల్ యూనివర్సిటీ రెండోది. ఈ ప్రాజెక్టు గిరిపుత్రుల జిల్లాల్లో వారి జీవితాల్లో ఉన్నతవిద్యాకాంతులు నింపడానికి రాబోయే రోజుల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని సీఎం జగన్ అన్నారు. గిరిజన మిత్రుడిగా, గిరిజన పక్షపాతిగా ఈ రోజు ఇక్కడ జరగబోతున్న కార్యక్రమం ద్వారా రాబోయో రోజుల్లో మన గిరిజనులు ప్రపంచంతో పోటీపడే గొప్ప అడుగుకు బీజం పడబోతుంది. గిరిపుత్రులది స్వచ్ఛమైన మనసు.మామూలుగా కూడా నా మనసులో ఎప్పుడూ ఉండేది. గిరిజనులు స్వచ్ఛమైన మనసు కలిగిన వాళ్లు. కల్మషం లేని మనుషులు ఎవరైనా ఉన్నారంటే అది గిరిజనులే. ప్రత్యేకించి వారి జీవితాలను మార్చే విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో ఇప్పటికీ కూడా ఇంకా బాహ్యప్రపంచంతో అడుగులు వేసే కార్యక్రమంలో వాళ్ల ఇంకా వెనుకబడే ఉన్నారు. ఈనాలుగేళ్ల పరిపాలనలో మీ బిడ్డ ప్రభుత్వంలో... విద్య, వైద్యం, వ్యవసాయం పరంగాకానీ, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, జెండర్ పరంగా మన ప్రభుత్వం గిరిజనులు గుండెల్లో పెట్టుకుని అడుగులు వేశామని జగన్ అన్నారు. మారుతున్న ప్రపంచంలో వారి జీవన ప్రమాణాలు పెంచడానికి కానీ, మిగితా ప్రపంచం దోపిడీ నుంచి గిరిజనులను



రక్షించే విషయంలో కానీ అన్ని రకాలుగా అండగా నిలబడ్డాం. వారిని ప్రపంచంలో నిలబెట్టే విధంగా ఉన్నత విద్యను వారికి అందించాలి. ఈ రోజు అలాంటి సంకల్పంతోనే తరతరలాలుగా నిర్లక్షానికి గురైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సోదరుల కోసం.. ప్రాథమిక విద్య దగ్గర నుంచి మొదలు ఉన్నత విద్య వరకు అన్ని దశల్లోనూ...వారు చదువుకునే మీడియం దగ్గర నుంచి వారికి అందే సదుపాయాల వరకు అన్నింటిలోనూ ఈ నాలుగు సంవత్సరాల కాలంలో విప్లవాత్మక మార్పులతో అడుగులు ముందుకు వేశామన్నారు. విద్య, సాధికారత కోసం, ప్రపంచంతో పోటీ పడే పరిస్థితి రావాలని, ఆ పోటీలో మన పిల్లలు గెలవాలని, వారు చదువుకొనే మీడియంలో మార్పులు తీసుకొచ్చాం. ఇవాళ గవర్నమెంట్ బడులు... ఇంగ్లీష్ మీడియం వైపు అడుగులు వేసే పరిస్థితి ఉందని మన రాష్ట్రంలో ఉందని గర్వంగా చెబుతున్నాను. సంపూర్ణ పోషణం ప్లస్, చిన్న పిల్లలకు గోరుముద్ద స్కీంతో వారు తీసుకునే ఆహారంలో కూడా మార్పులు తీసుకురాగలిగాం. చదువులను ప్రోత్సహిస్తూ కల్యాణమస్తు, షాదీ తోఫా అనే కార్యక్రమాలను తీసుకొచ్చామన్నారు. ఏ రాష్ట్రంలోనూ, ఎక్కడా జరగని విధంగా, పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో ఉన్నత విద్యలో విద్యా దీవెన, వసతి దీవెన తెచ్చాం. విదేశీ విద్యాదీవెనలో భాగంగా ప్రపంచంలో ఉన్న టాప్ 50 కాలేజీలు, 21 ఫ్యాకల్టీలకు సంబంధించి.. 350 కాలేజీలలో సీటు సంపాదించుకుంటే చాలు రూ.1.25 కోట్ల వరకూ మన పిల్లలకు సపోర్టు చేస్తున్న ఏకైక రాష్ట్రం దేశంలో మన ఆంధ్రప్రదేశ్ మాత్రమే.ఈ గిరిజన ప్రాంతాన్నే తీసుకుంటే...ఈ ప్రాంతానికి మంచి చేస్తూ... 3 మెడికల్ కాలేజీలు నిర్మాణంలో ఉన్నాయి. నర్సీపట్నంలో మెడికల్ కాలేజీ నిర్మాణంలో ఉంది. గిరిజన ప్రాంతానికి గేట్‌వేగా మొట్టమొదట నర్సీపట్నం కనిపిస్తోంది. పాడేరులో మరో మెడికల్ కాలేజీ, పార్వతీపురంలో మూడో మెడికల్ కాలేజీ నిర్మాణం చేస్తున్నాం. కురుపాంలో ఒక ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మాణం జరుగుతోంది. వీటి ద్వారా ఈ ప్రాంతానికి ఎంత మంచి జరుగుతోందో ఆలోచన చేయమని కోరుతున్నాను. నాడునేడుతో మొదలు ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు మనం తీసుకొస్తున్న విప్లవాత్మక మార్పులతో గిరిజనుల విద్యాసాధికారతకు కనీవినీ ఎరుగని విధంగా ఈ నాలుగేళ్ల కాలంలో అభివృద్ధి బాటలు పడుతున్నాయని అన్నారు. రాజకీయంగా పదవుల్లో వారికి గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వనంతగా గిరిజనులను నా పక్కనే పెట్టుకున్నాను. గత ప్రభుత్వానికి భిన్నంగా... అధికారంలోకి వచ్చిన వెంటనే రాజ్యాంగ బద్ధంగా ట్రైబల్ అడ్వయిజరీ కమిటీని కూడా నియమించింది. గిరిజన తండాల్లో నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చాం. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలు ఏర్పాటు చేయడం జరిగింది. గిరిజన తండాల జనాభా 500 ఉంటే పంచాయతీలుగా మార్పు చేస్తామని చెప్పిన మాట నిలబెట్టుకుంటూ.. ఇప్పటికే 165 గిరిజన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేశాం. ప్రతి ఐటీడీఏ పరిధిలో మల్టీ స్పెషాల్టీ హాస్పిటల్ నిర్మాస్తామని మాట ఇచ్చాం. పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట, పార్వతీపురంలో, అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడ వం, ఏలూరు జిల్లా బుట్టాయగూడెం, ప్రకాశం జిల్లా దోర్నాలలో రూ. 250 కోట్లు ఖర్చు చేస్తూ మల్టీ స్పెషాల్టీ హాస్పిటళ్ల నిర్మాణంలో ఉన్నా యి. గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్యం అందడం లేదన్న పరిస్థితిని పూర్తిగా మార్పు చేస్తూ ప్రతి గిరిజన గ్రామంలో విలేజ్ క్లినిక్‌లు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లు కనిపించే కార్యక్రమం జరుగుతోందని వివరించారు. 50 నెలల పాలనలో 36.12 లక్షల గిరిజన కుటుంబాల కు ప్రయోజనం కలిగిస్తూ.. రూ.11,548 కోట్లు డీబీటీ ద్వారా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి పోతోంది.దీనికి తోడు నాన్ డీబీటీ కూడా అంటే ట్యాబులు, ఇళ్ల పట్టాలు, విద్యాకానుక, సంపూర్ణ పోషణం వంటివి కలుపుకుంటే 22.26 లక్షల కుటుంబాలకు రూ.5,257 కోట్లు మేలు కలిగింది. మొత్తంగా డీబీటీ, నాన్ డీబీటీ కలుపుకుంటే మొత్తం 58.39 లక్షల గిరిజన కుటుంబాలకు రూ.16,805 కోట్లు నేరుగా వాళ్లకు వెళ్లాయి. దేవుడి చల్లని దీవెనలు ఎల్లప్పుడూ మీ పట్ల, ఈ ప్రభుత్వం పట్ల ఉండాలని, కేంద్ర ప్రభుత్వ సహకారం మరింతగా రావాలని ఆకాంక్షిస్తూ, ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ మనసారా ధన్యవాదాలు అని సీఎం జగన్ అన్నారు.

## అభివృద్ధి జగనన్న ధ్యేయం

- పేదరికం తీర్చేందుకే సంక్షేమ పథకాలు
- కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

కర్నూలు, ఆగస్టు 25,మనం న్యూస్ : శుక్రవారం గడప గడ పకు మన ప్రభుత్వం కార్యక్రమం 52వ వార్డ్ 132వ సచివాల యం పరిధిలో ఉన్న సాయిబాబా నగర్ వీధుల్లో జరిగింది. పేదల ఆర్థికాభివద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అ మలు చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ అన్నారు. స్థానిక 52వ వార్డులో మున్సిపల్, సచివాలయ సిబ్బంది, స్థానిక వార్డ్ నాయకులతో కలిసి గడప గడపకూ మన ప్ర భుత్వం కార్యక్రమం నిర్వహించారు.విధిలో ఉన్న ప్రతి ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మె ల్యే హాఫిజ్ ఖాన్ మాట్లాడుతూ ఆర్థికాభివద్ధితోనే పేదల బతుకులు మారుతాయని చెప్పారు. ఈ ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఇంటికి మేలు చేసేలా పథకాలు తీసుకొచ్చి పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 52వ వార్డ్ వైస్సార్సీపీ నాయకులు వార్డ్ ఇంచార్జి సర్దార్ మహేష్, రమణ, ఈబ్రు, ముని స్వామి, సుబ్బు, హనోక్, చిన్ని, సిద్దయ్యా గుణ శేఖర్, నరేష్, గుణ రియా జ్ రిజవాన్, నాజిమా బేగం, బాల శివ ఫ్రూట్ చిన్న హరి, నా యబ్, ఫయాజ్, సోమశేఖర్, అశోక్, పార్టీ ముఖ్యనాయకులు, వార్డ్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

- క్రీడలు మానసిక ఉల్లాసానిస్తాయి
- గ్రామీణ సి.ఐ.మోహన్ రెడ్డి

ఎమ్మిగనూరు, ఆగస్టు 25, మనం న్యూస్ : క్రీడలు ప్రతి వ్యక్తికి మానసిక ఉల్లాసాన్నిస్తాయని ఎమ్మిగనూరు గ్రామీణ సీఐ మోహన్ రెడ్డి అన్నారు శుక్రవారం ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించారు విక్రమానికి రూరల్ సీఐ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పెద్దలకైన, పిల్లలకైన మానసిక, శారీరక ఉల్లాసా నికి క్రీడలు చాల ముఖ్యమని అన్నారు ఉపాధ్యాయులు విద్యార్థుల ను క్రీడలపట్ల ఆసక్తిని పెంపొందించాలని గ్రామీణ సి.ఐ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆధ్వర్యం లో స్థానిక వీవర్స్ కాలనీ గ్రౌండులో క్రికెట్ పోటీలు నిర్వహించారు ఈపోటీలు ప్రారంభానికి గ్రామీణ సి.ఐ మోహన్ రెడ్డి,యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి యన్.నాగ మణి, జిల్లా అధ్యక్షుడు జె.ఎల్లప్ప ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కె.సురేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రస్తుతం చాలా ఒత్తిడికి గురౌతున్నారు ఈ ఒత్తిడి నుండి ఉపాధ్యా యులు తమనుతాము బయటపడటానికి ఆటలు ఆడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఈ పరిస్థితి ఏర్పడటానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని ప్రభుత్వ విధానాల వల్ల ఈరోజు ప్రభుత్వ విద్యారంగం కనుమరు గు అవుతుందని పేర్కొన్నారు. పేదపిల్లలకు చదువును దూరం చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మొదటి మ్యాచ్ ను కోసిగి మరియు పెద్దకడుబూర్ టీంల మధ్య జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి పెద్దకడుబూర్ టీం బ్యాటింగ్ ఎంచుకొని 10 ఓవర్లో 139 పరుగులు చేసింది అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కోసిగి టీం 84 పరుగులు మాత్రమే చేసింది. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ నా యకులు దావీదు, దేవపాల్, నరసింహులు, మల్లారినాగరాజు కొల న్న, యం.రాజు, వై.రామాంజనేయులు, రవికుమార్, విజయ్ కు మార్, నల్లారెడ్డి, ప్రసాద్, జి.బాబు, చంద్రపాల్, పాపయ్య, భాస్కర్ శాంతిరాజు, శంకర్ నాయక్ వివిధ మండలాల నాయకులు, క్రీడా కారులు పాల్గొన్నారు

## గైర్హాజరైన సిబ్బందిపై కలెక్టర్ అసంతృప్తి

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది పనితీరును మెరుగుపరచుకోండి
- స్పందనకు సంబంధించిన రిజిస్టర్లు పక్కాగా నిర్వహించండి
- వైద్య సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

నంద్యాల ప్రతినిధి/రుద్రవరం,ఆగస్టు 25. మనం న్యూస్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది పనితీరు మెరుగుపర చుకొని రోగులకు క్రమశిక్షణతో మెరుగైన వైద్య సేవలు అందించాల ని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. శుక్రవారం రుద్రవరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, గ్రామ సచివాలయం-2 ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హాజరు పట్టికను పరిశీలిస్తూ డాక్టర్ శ్రావణి, ఫార్మసిస్ట్ మహేశ్వరి ఇతర వైద్య సిబ్బం ది గైరు హాజరవడంపై కలెక్టర్ అసంతప్తి వ్యక్తం చేస్తూ సంబంధిత వ్యక్తులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి సంజాయిషీ సమర్పించా ల్సిందిగా డీఎంహెచ్‌ఓ డా.వెంకటరమణను ఆదేశించారు. వైద్య విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న ఇద్దరు డాక్టర్లను సస్పెండ్ చేయాల్సిందిగా డిఎంహెచ్‌ఓ ను ఆదేశించారు. మెటర్నిటీ రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్, తదితర రిజిస్టర్లను పరిశీలిస్తూ వైద్య సిబ్బంది విధుల పట్ల క్రమశిక్షణతో ఉండడం లేదని... ప్రాథమిక వైద్య కేం ద్రాలను తనిఖీలు నిర్వహించి తగు ఆదేశాలు ఇవ్వాలని డిఎంహె చ్వోను ఆదేశించారు. అనంతరం గ్రామసచివాలయం-2 ను సంద ర్శించి గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేపై ఆరాతీస్తూ వాలంటీర్లను మోటివేట్ చేస్తూ పెండింగ్లో ఉన్న సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. నెలలో నాలుగు పర్యాయాలు సచివాలయాలను రెగ్యులర్‌గా తనిఖీ చేయాలని ఎంపీడీవో, తాసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.తదుపరి రుద్రవరం మండలంలో ని చందలూరు గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ ఎంతమంది పేషెంట్లు రోజు వస్తున్నారని ఏఎన్ఎం, ఆశ వర్కర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లక్ష్యం మేరకు డెలివరీలు నిర్వహించాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

## నేను ఊహించలేదు..

(మొదటిపేజీ తరువాయి)

ప్రాంతీయ పార్టీలను గుర్తించి వాటిని కలుపు పోయే విధంగా అధిష్టానానికి సలహాలు ఇస్తా.. నా గ్రామం నుండి దేశవ్యాప్తంగా అభివృద్ధి కోసం కృషి చేస్తానని ప్రకటించారు రఘువీరారెడ్డి.

# ఐపిఎస్ అధికారి శ్రీలక్ష్మికి సుప్రీం నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

గతేడాది నవంబర్ 8న ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పును సవాల్ చేస్తూ సిబిఐ తాజాగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌పై జస్టిస్ ఎ.ఎస్.బోపన్న, జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టి శ్రీలక్ష్మికి నోటీ సులు జారీ చేసింది. ఆమె ప్రస్తుతం ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నారు. ఓఎంసీ కేసులో ఏపీ ఐఏఎస్ అధికారిణి వై.శ్రీలక్ష్మిపై సీబీఐ నమోదు చేయడానికి కారణాల్లేవని హైకోర్టు వెల్లడించింది.అందువల్ల ఓఎంసీ కేసులో సీబీఐ నమోదు చేసిన ఈ అభియోగాల నుంచి శ్రీలక్ష్మిని తొలగిస్తున్నట్లు పేర్కొంది. ఇతర నిబం ధనల కింద అభియోగాలను నమోదు చేస్తే విచారణ కొనసాగించ వచ్చని పేర్కొంది. ఓఎంసీ కేసులో తనను డిశ్చార్జి చేయాలన్న పిటిషన్‌ను కొట్టేస్తూ అక్టోబరు 17న సీబీఐ ప్రధానకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను శ్రీలక్ష్మి హైకోర్టులో సవాలు చేశారు. ఓఎంసీకి క్యాప్టివ్ మైనింగ్ కింద లీజులు కేటాయించడానికి వీలుగా 20కి పైగా దరఖాస్తులను తిరస్కరించారని సీబీఐ ఆరోపించింది. పెద్ద ఎత్తున ఆర్థిక ప్రయోజనాలు పొందాలని సీబీఐ తెలిపింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 2007-2009 మధ్య కాలంలో శ్రీలక్ష్మి గనుల శాఖ కార్య దర్శిగా పని చేశారు. అదే సమయంలో కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డికి చెందిన ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి రూ.80 లక్షలు లంచం తీసుకుని అనుమతులు ఇచ్చారని శ్రీలక్ష్మిపై ఆరోపణ లు వచ్చాయి. ఈ కేసులో శ్రీలక్ష్మి ఆరో నిందితురాలిగా ఉన్నారు. అలా ఆమె 2011లో అరెస్ట్ అయ్యారు. ఈ మేరకు దర్యాప్తు చేసిన సీబీఐ 2012లో ఛార్జిషీట్ కూడా దాఖలు చేసింది. దీనిపై దర్యాప్తు సమయంలో శ్రీలక్ష్మి ఏడాది పాటు చంచల్ గూడ జైలులో ఉన్నారు. ఆ అరెస్టు ఘటనతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీలక్ష్మిని సస్పెం డ్ చేసింది. ఏప్రిల్ 2, 2013న చంచల్‌గూడ మహిళా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆమెకు షరతులతో కూడిన బెయిల్ రావడం తో ఆమె విడుదల అయ్యారు. జైలు నుంచి బెయిల్‌పై విడుదలయిన తర్వాత సస్పెన్షన్‌ను ప్రభుత్వం ఎత్తి వేసింది. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ అక్రమాస్తులపై సీబీఐ నమోదు చేసిన 11 కేసులకు గానూ రెండు కేసుల్లో శ్రీలక్ష్మి నిందితురాలిగా ఉన్నారు. దాల్మియా సిమెంట్స్‌లో 5వ నిందితురాలు. అవినీతి నిరోధక చట్టం కింద నమోదు చేసిన వివిధ సెక్షన్ల కింద విచారణను కొనసాగించ వచ్చింది. దీంతోపాటు పెన్నా సిమెంట్స్‌కు కర్నూలులో లీజు మంజూరులో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీబీఐ అదనపు అభియో గపత్రం దాఖలు చేస్తూ 15వ నిందితురాలిగా పేర్కొంది. కర్నూలు జిల్లాలో 304.74 హెక్టార్ల లీజు మంజూరులో అల్ట్రాటెక్ దరఖాస్తును తిరస్కరించి పెన్నాకు కట్టబెట్టడంలో కీలక పాత్ర పోషించారని సీబీఐ ఆరోపించింది.

# 40వేల కోట్ల ఇసుక దోపిడీ

(మొదటిపేజీ తరువాయి)

నిబంధన ఉంది. అయినా కృష్ణా నదిలోనూ రోడ్లు వేసి ఇసుకను తవ్వేశారన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు నిలిపివేయాలని ఎన్‌జీటీ తీర్పు ఇచ్చింది. ఎన్జీటీ ఆదేశాలపై సుప్రీంకోర్టుకు వెళ్లారు. రాష్ట్ర ప్రభు త్వం తీరుపై ఎన్జీటీ ఆగ్రహం వ్యక్తం చేసిందని గుర్తు చేశారు. అనధికా రికంగా 500కుపైగా ఇసుక రీచ్‌లలో దోపిడీ చేశారు. ఇసుకను నల్లబ జారులో అధిక రేటుకు అమ్ముకుంటున్నారని మండిపడ్డారు. ఇసుక మాఫియాకు, మోసాలకు ఎందరో బలయ్యారు. పశ్చిమ గోదావరి జి ల్లాలో ప్రేమరాజ్ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. రాజమండ్రిలో ఎస్సీ యువకుడికి శిరోముండనం చేశారు. ఇసుక మాఫియాపై ప్రశ్నిం చే వారిని పలురకాలుగా వేదించారు. ఎన్జీటీకి వెళ్లిన వారి ఆస్తులపై దాడులు, తప్పుడు కేసులు పెట్టారని మండిపడ్డారు. ప్రజలు ఐదేళ్లు మాత్రమే అధికారం ఇచ్చారని గుర్తించాలని జగన్ ప్రభుత్వానికి హిత వు పలికారు. రాష్ట్రాన్ని ఈ దోపిడీ దొంగలకు వదిలిపెడితే మన భవిష్యత్ అంధకారం అవుతుందని, రాష్ట్రం సర్వనాశనం అవుతుందని అన్నారు. ఇసుక తవ్వకాలకు సంబంధించి ఎన్జీటీ క్రరు కాల్చి వాత పెట్టినా వీళ్లకు బుద్ధి రాలేదని విమర్శించారు. ప్రభుత్వానికి ఏమాత్రం జ్ఞానం ఉన్నా, ఎన్జీటీ ఆదేశాలపై వెంటనే ఆత్మపరిశీలన చేసుకోవాలని స్పష్టం చేశారు. కొన్ని సార్లు చిన్న కామెంట్ వల్ల ముఖ్యమంత్రులు రాజీనామా చేసిన ఘటనలు ఉన్నాయని... ఇసుక తవ్వకాల విషయం లో ఇన్ని అభ్యంతరాలు, ఇన్ని ఆదేశాలు వస్తే, ఇన్నిసార్లు తప్పుబడితే మీకు బుద్ధి, జ్ఞానం లేదా? అతడికి బుద్ధి, జ్ఞానం లేకపోతే రాష్ట్రంలో ఉన్న మన ప్రజానీకం ఆలోచించాల్సిన అవసరం ఉందని చంద్రబా బు పిలుపునిచ్చారు. పది ప్రశ్నలకు సమాదానాలు చెప్పాలని జగన్‌ను చంద్రబాబు డిమాండ్ చేశారు.

## 28న ఇసిని కలవనున్న బాబు

అమరావతి, ఆగస్టు 25 (మనం న్యూస్): కేంద్ర ఎన్నికల కమీషన్‌తో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు భేటీ కానున్నారు. ఓటర్ల అక్రమాలపై ఫిర్యాదు చేయనున్నారు. ఈ నెల 28న మధ్యాహ్నం 3.30 గంటలకు భేటీ జరుగనుంది. ఈ మేరకు చంద్రబాబుకు కేంద్ర ఎన్నికల కమీషన్ అపాయింట్‌మెంట్ ఇచ్చింది. దీంతో 27న సాయంత్రమే టీడీపీ అధినేత ఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితాలో అక్రమాలపై సాక్ష్యాధారాలతో సహా చంద్రబాబు ఫిర్యాదు చేయనున్నారు. తాజాగా బల్క్‌గా ఫామ్ 7లు ఇవ్వడంపై కూడా సాక్ష్యాలతో సహా కేంద్ర ఎన్నికల కమీషన్‌కు నివేదిక ఇవ్వాలని నిర్ణయించారు. దొంగ ఓట్లు, టీడీపీ ఓట్లు తొలగించడం, ఒకే ఇంట్లో 200 ఓట్లు వంటి అక్రమాలపై బీఎల్‌ఓలకు ఫిర్యాదు చేసినా వాటిని తొలగించడం లేదని టీడీపీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. బీఎల్‌ఓలు, మండల అధికారులపై వైసీపీ నేతలు ఒత్తిడి తెస్తున్నారని తెలుగుదేశం చెబుతోంది. ఈ క్రమంలో వీటన్నింటిపైనా సాక్ష్యాధారాలతో సహా కేంద్ర ఎన్నికల కమీషన్‌కు చంద్రబాబు ఫిర్యాదు చేయనున్నారు.



## వైభవంగా వరలక్ష్మీవ్రతం

తిరుపతి, ఆగస్టు 25 (మనం న్యూస్): తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ ఆస్థాన మండపంలో శుక్రవారం శ్రీ వరలక్ష్మి వ్రతం వైభవంగా జరిగింది. వేకువజామున అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, మూలవర్లకు, ఉత్సవర్లకు అభిషేకం నిర్వహించారు. అమ్మవారు బంగారుచీరతో విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి ఉత్సవమూర్తిని ఆస్థాన మండపానికి తీసుకువచ్చి విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కలశస్థాపన, ఆరాధన, అంగపూజ, లక్ష్మి సహస్రనామార్చన, అష్టోత్తర శత నామావళి నిర్వహించారు. అమ్మవారిని రోజా, చామంతి, మ్లలె, సంపంగి, తులసి, పన్నీరు ఆకు, మరువము, తామరపూలు, వృక్షి వంటి పుష్పాలతో అమ్మవారిని ఆరాధించారు. 9 గ్రంథులతో (నూలుపోగు) అలంకరించారు. భవిష్యోత్తర పురాణంలో వ్యాస భగవానుడు వరలక్ష్మి వ్రతం పూజావిధానాన్ని, మహత్యాన్ని తెలియజేశారని పాంచరాత్ర ఆలయ అర్చకులు శ్రీనివాసన్ తెలిపారు. 12 రకాల నైవేద్యాలను అమ్మవారికి నివేదించారు. టీటీడీ ఉద్యానవన విభాగం ఆధ్యర్యంలో ఆస్థాన మండపంలో ఏర్పాటు చేసిన వ్రత మండపం భక్తులను విశేషంగా అకట్టుకుంది. 20 మంది సిబ్బంది, 2 టన్నుల సంప్రదాయ పుష్పాలు, 20 వేల కట్ ప్లవర్స్ తో ఐదు రోజుల పాటు శ్రమించి అమ్మవారి ఆలయం, ఆస్థానమండపం, వ్రత మండపాన్ని సుందరంగా అలంకరించారు. ఇందులో తమలపాకులు, అపిల్, ద్రాక్ష, డ్రాగన్ ఫ్రూట్, మొక్కజొన్న, పైనాపిల్ వంటి ఫలాలు, వివిధ సంప్రదాయ పుష్పాలతో వ్రత మండపాన్ని అద్భుతంగా రూపొందించారు. మండపం పై భాగంలో గజలక్ష్మి అమ్మవారు, కింది భాగంలో రెండు వైపుల ఐరావతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చెన్నైకి చెందిన దాత విరాళంతో పుష్పాలంకరణ చేపట్టామని ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దంపతులు, జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం దంపతులు, తిరుపతి మున్సిపల్ కమిషనర్ హరిత, భక్తులు పాల్గొన్నారు.



# మన భూభాగాన్ని చైనా లాక్కుంది

(మొదటిపేజీ తరువాయి)

ప్రతిపక్షాల సమా వేశంలో ప్రధాన మంత్రి చెప్పడం విచారకరం. ఇది అబద్ధం అని రాహుల్ గాంధీ ఆరోపించారు. భారత్ జోడో యాత్ర గురించి ప్రస్తావిస్తూ, తాను కన్యాకుమారి నుంచి కశ్మీరు వరకు పాదయాత్ర చేశానని చెప్పారు. దేశంలో బీజేపీ, ఆరెస్సెస్ వ్యాపింపజేస్తున్న హింస, విద్వేషాలకు వ్యతిరేకంగా నిలవడమే లక్ష్యంగా ఈ యాత్ర జరిగిందన్నారు. మోదీ తమ మనసులో మాట మన్ కీ బాత్ చెప్పడంలో తీరిక లేకుండా గడుపుతారన్నారు. తాను మాత్రం మీ మనసులో మాటను వినాలని అనుకున్నానని చెప్పారు. లడఖ్ రక్తం, డీఎన్ఏలలో గాంధీజీ, కాంగ్రెస్ భావజాలం ఉన్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీ దాదాపు వారం రోజుల నుంచి లడఖ్‌లో పర్యటిస్తున్నారు. కార్గిల్ యుద్ధ వీరుల స్మారక కేంద్రం వద్ద అమరులకు నివాళులర్పించిన తర్వాత శ్రీనగర్ వెళ్తారు. మార్గమధ్యంలో ద్రాస్‌లో కాసేపు స్థానికులతో మాట్లాడతారు. జమ్మూకశ్మీరు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వికార్ రసూల్ వని శుక్రవారం మాట్లాడుతూ, రెండు రోజుల వ్యక్తిగత పర్యటన నిమిత్తం రాహుల్ శ్రీనగర్ వస్తున్నారని చెప్పారు. ఈ కుటుంబ పర్యటనలో సోనియా గాంధీ కూడా పాల్గొంటున్నారని, వీరిద్దరూ రాజకీయ నేతలను కలవబోరని చెప్పారు. రాహుల్ గాంధీ ఈ నెల 17 నుంచి లడఖ్‌లో పర్యటిస్తున్నారు. జమ్మూకశ్మీరు రాష్ట్రాన్ని 2019 ఆగస్టులో రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించిన తర్వాత ఆయన ఇక్కడికి రావడం ఇదే తొలిసారి. లడఖ్ ప్రజల నుంచి భూములు గుంజుకుని వాటిని అదానీ గ్రూపునకు కట్టబెట్టాలని బీజేపీ



ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రంగా ఆరోపించారు. స్థానికుల భూములను కొట్టేయడం వీలుకాదనే భయంతోనే లడఖ్ ప్రజలకు కాషాయ పార్టీ సరైన ప్రాతినిధ్యం కల్పించడం లేదని దుయ్యబట్టారు. లడఖ్‌లో పర్యటిస్తున్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కార్గిల్‌లో జరిగిన ర్యాలీలో కాషాయ పార్టీ లక్ష్యంగా తీవ్ర విమర్శలు గుప్పించారు. మీ భూములను అదానీకి అప్పచెబితే ఇక్కడ ఆయన ప్లాంట్ ఏర్పాటు చేస్తారని, ఇదే బీజేపీ కుయుక్తులని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మీ భూముల్లోప్లాంట్ ఏర్పాటు చేసే అదానీ మీకు ఎలాంటి లాభాలను పంచబోరని, ఇలా జరగకుండా లడఖ్ ప్రజలు అడ్డుకోవాలని ఆయన పిలుపు ఇచ్చారు. లడఖ్ వ్యూహాత్మక ప్రదేశమని, ఇక్కడ భారత భూభాగాన్ని చైనా తీసుకున్నది సుస్పష్టమని, అయితే విపక్ష సమావేశంలో భారత భూభాగంలో చైనా ఒక్క అంగుళం కూడా ఆక్రమించలేదని ప్రధాని చెప్పారని అన్నారు. ప్రధాని మాటలు అసత్యాలని పేర్కొన్నారు. గత కొద్దినెలల కిందట తాను కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకూ భారత్ జోడో యాత్ర చేపట్టానని ఆ సందర్భంగా ఇక్కడ హిమపాతంతో లడఖ్ ప్రాంతాన్ని సందర్శించలేకపోయానని చెప్పుకొచ్చారు. అయితే



ఈసారి బైక్‌పై ఇక్కడ యాత్ర సాగించానని అన్నారు. దేశంలో బీజేపీఆరెస్సెస్ వ్యాప్తి చేస్తున్న విద్వేషం, హింసను తిప్పికొట్టేందుకే తాను భారత్ జోడో యాత్ర చేపట్టానని గుర్తుచేశారు.

## ఎన్సీపీలో చీలిక రాలేదు

ముంబై, ఆగస్టు 25 : నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఎన్సీపీలో ఎలాంటి చీలిక లేదని ఆ పార్టీ చీఫ్ శరద్ పవార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ఇప్పటికీ తమ పార్టీ నాయకుడేనని స్పష్టం చేశారు. ఆయన తిరుగుబాటును భిన్న వైఖరి అని అభివర్ణించారు. దీనిని చీలికగా భావించలేమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటివి సాధారణమేనన్నారు. శుక్రవారం కొల్హాపూర్ పర్యటనకు బయలుదేరే ముందు పూణె జిల్లాలోని తన స్వస్థలమైన బారామతిలో శరద్ పవార్ మీడియాతో మాట్లాడారు. అజిత్ పవార్ తమ నాయకుడేనని, ఇందులో ఎలాంటి సందేహం లేదని తెలిపారు. 'రాజకీయ పార్టీలో చీలిక అంటే ఏమిటి? పార్టీలోని పెద్ద సమూహం జాతీయస్థాయిలో విడిపోయినప్పుడు చీలిక ఏర్పడుతుంది. కానీ ఇక్కడ అలాంటిదేమీ జరుగలేదు. కొంతమంది నాయకులు భిన్న వైఖరిని అనుస రించారు. పార్టీలో విభజనగా దీనిని పిలువలేమని అన్నారు. కాగా, ఎన్సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే, గురువారం మీడియాతో మాట్లాడుతూ అజిత్ పవార్ తమ పార్టీ ఎమ్మెల్యే, సీనియర్ నేత అని తెలిపారు. అయితే పార్టీకి వ్యతిరేకంగా ఆయన తీసుకున్న వైఖరిపై అసెంబ్లీ స్పీకర్‌కు తాము ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. దీనిపై స్పీకర్ నిర్ణయం కోసం తాము ఎదురు చూస్తున్నామన్నారు. మరోవైపు సుప్రియా సూలే చేసిన ఈ వ్యాఖ్యలపై స్పందించాలని మీడియా కోరగా శరద్‌పవార్ ఆ మేరకు శుక్రవారం వివరణ ఇచ్చారు. అజిత్ పవార్ ఇప్పటికీ తమ పార్టీ నాయకుడేనని స్పష్టం చేశారు. ఆయన తిరుగుబాటు భిన్నవైఖరని అన్నారు.

## వందేభారత్‌లో సాంకేతిక లోపం

- గంట ఆలస్యంగా మరో రైలులో ప్రయాణికుల తరలింపు

కోల్‌కతా, ఆగస్టు 25 : వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో గంట తర్వాత మరో రైలు ఏర్పాటు చేశారు. అయితే తగిన సౌకర్యాలు లేకపోవడం, ఆలస్యంగా బయలుదేరడంతో ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం హౌరాజల్‌పైగురి వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో చివరి నిమిషంలో సాంకేతిక లోపం ఏర్పడింది. హౌరా స్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్ 4పై ఉన్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించాల్సిన వారు చాలాసేపు అక్కడే ఉండిపోయారు. చివరకు గంట తర్వాత 7వ నంబర్ ప్లాట్‌ఫారమ్‌పై ప్రత్యేక రైలు ఏర్పాటు చేసినట్లు అనౌన్స్ చేశారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులు ఉరుకులు పరుగులతో ఆ ప్లాట్‌ఫారమ్ వద్దకు చేరుకున్నారు. అయితే ప్రత్యేక రైలులో తగిన సౌకర్యాలు లేకపోవడం, తాగునీరు అందించకపోవడంపై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు. అలాగే ప్రత్యేక రైలు ఆలస్యంగా బయలుదేరడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు పశ్చిమ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ కూడా ఇబ్బందిపడ్డారు. మిజోరంలో రైలు వంతెన కూలిన ఘటనలో మృతి చెందిన వలస కార్మికుల కుటుంబాలను పరామర్శించేందుకు మాల్డాకు ఆయన ప్రయాణమయ్యారు. అయితే వందే భారత్ రైలులో సాంకేతిక లోపం వల్ల గంట ఆలస్యంగా మరో ప్రత్యేక రైలు ఏర్పాటు చేయడంతో గవర్నర్ కూడా తీవ్ర ఇబ్బంది, అసౌకర్యానికి గురయ్యారు.

## లోయలో పడిన జీపు.. తొమ్మిది మంది మృతి

వయనాడ్, ఆగస్టు 25 : కేరళలోని వయనాడ్లో ఘోర ప్రమాదం సంభవించింది. ప్రయాణికులతో వెళ్తున్న జీపు 25 మీటర్ల లోతైన లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. ప్లాంటేషన్ కార్మికులతో వెళ్తున్న ఈ జీపు తళప్పుఝలోని కన్నోత్ హిల్ వద్ద ప్రమాదానికి గురైంది. పనులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో ఈ విషాదం చోటు చేసుకుంది. ప్రాథమిక సమాచారం ప్రకారం మృతులంతా వయనాడ్కు చెందిన వారిగా గుర్తించారు. ఈ ఘటనలో గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. మృతుల్లో ఎక్కువ మంది మహిళలే ఉన్నట్టు తెలుస్తోంది. ఈ దుర్ఘటన సమయంలో డ్రైవర్తో పాటు మొత్తం 13మంది జీపులో ఉన్నారు. క్షతగాత్రులను వయనాడ్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్యను జిల్లా వైద్య అధికారి నిర్ధారించారు. ఈ ప్రమాదంలో జీపు నుజ్జునుజ్జయింది. ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టారు. ఈ దుర్ఘటనపై సీఎం పినరయి విజయన్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఘటనా స్థలానికి వెళ్లాలని అటవీశాఖ మంత్రి ఏకే శశీంద్రన్ను ఆదేశించారు. క్షతగాత్రులకు చికిత్స అందించేందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారని సీఎంవో తెలిపింది. మరోవైపు, ఈ ఘటనపై వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధికార యంత్రాంగంతో మాట్లాడానని.. త్వరగా స్పందించాలని కోరినట్టు చెప్పారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన రాహుల్.. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ట్వీట్ చేశారు.

# కేజ్రీవాల్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ

న్యూఢిల్లీ, ఆగస్టు 25 : ప్రధాని మోదీ డిగ్రీ అంశంలో వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేసి తమ విశ్వవిద్యాలయానికి పరువునష్టం కలిగించాయని గుజరాత్ యూనివర్సిటీ దాఖలు చేసిన కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఊరట లభించలేదు. ఈ కేసులో తనపై చర్యలు తీసుకోకుండా విచారణపై స్టే విధించాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ కేసుకు సంబంధించిన విచారణ ప్రస్తుతం గుజరాత్ హైకోర్టు ఎదుట పెండింగ్ ఉందని, అందువల్ల తాము ఎలాంటి నోటీసులు జారీ చేయలేమని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. దీనిపై కేజ్రీవాల్, గుజరాత్ యూనివర్సిటీ తమ వినతులను హైకోర్టుకు సమర్పించుకోవచ్చని సూచించింది. ఈ పరువు నష్టం కేసులో విచారణ నిమిత్తం గుజరాత్ మెట్రోపాలిటన్ కోర్టుకు రావాలని గతంలో న్యాయస్థానం కేజ్రీవాల్కు సమన్లు జారీ చేసింది. ఈ సమన్లను సవాల్ చేస్తూ ఆయన సెషన్స్ కోర్టులో రివిజన్ అప్లికేషన్ దాఖలు చేశారు. ఈ అభ్యర్థనను సెషన్స్ కోర్టు తిరస్కరించడంతో ఇటీవల ఆయన గుజరాత్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ కేసులో కేజ్రీవాల్పై చర్యలు తీసుకోకుండా స్టే ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. అక్కడ కూడా ఊరట లభించలేదు. ప్రధాని నరేంద్ర మోదీ డిగ్రీ సర్టిఫికెట్ చూపించాల్సిన అవసరం లేదని గుజరాత్ హైకోర్టు ఈ ఏడాది మార్చిలో తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్కు ఆ సమాచారం ఇవ్వాలంటూ ఏడేళ్ల క్రితం కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) ఇచ్చిన ఆదేశాలను తోసిపుచ్చింది. ఈ కేసులో సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగ పరిచారంటూ కక్షిదారు అరవింద్ కేజ్రీవాల్‌కు రూ.25 వేలు జరిమానా విధించింది. అయితే, ఈ తీర్పు తర్వాత తమ విద్యాలయాన్ని లక్ష్యంగా చేసుకొని కేజ్రీవాల్, సంజయ్ అవమానకర వ్యాఖ్యలు చేశారని గుజరాత్ వర్సిటీ వీరిపై పరువు నష్టం దావా వేసింది.

## రోవర్‌కు ర్యాంప్ సాయం


బెంగళూరు, ఆగస్టు 25 (మనం న్యూస్): సోలార్ ప్యానెల్ అమర్చిన రోవర్ ల్యాండర్ నుంచి బయటికి వచ్చేందుకు రెండు విభాగాలుగా ఉన్న ర్యాంప్ సాయపడింది. రోవర్ బయటికి రావడానికి ముందు ర్యాంప్, సోలార్ ప్యానెల్ తెరుచుకున్న విధానం చూడొచ్చు. దీని కోసం చంద్రయాన్-3 మిషన్లో 26 యంత్రాలను ఉపయోగించాం. చంద్రుడిపై విక్రమ్ ల్యాండర్ నుంచి బయటికొచ్చిన ప్రజ్ఞాన్ రోవర్ కదలికలన్నింటినీ ధ్రువీకరించామని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) తెలిపింది. చంద్రయాన్-3 రోవర్ 'ప్రజ్ఞాన్' ఎనిమిది మీటర్ల దూరం విజయవంతంగా ప్రయాణించిందని, దాని పేలోడ్లను ఆన్ చేసినట్లు ఇస్రో శుక్రవారం వెల్లడించింది. అన్ని ప్రణాళికాబద్ధమైన రోవర్ కదలికలు ధృవీకరించబడ్డాయని, రోవర్ దాదాపు 8 మీటర్ల దూరాన్ని విజయవంతంగా అధిగమించిందని, రోవర్ పేలోడ్లు ఎల్ఐబీఎస్, ఏపీఎక్స్ఎస్‌లు ఆన్ చేయబడ్డాయని ఇస్రో ట్విట్టర్ వేదికగా పేర్కొంది. ప్రొపల్షన్ మాడ్యూల్, ల్యాండర్ మాడ్యూల్, రోవర్లోని అన్ని పేలోడ్లు పని చేస్తున్నాయని ఇస్రో ప్రకటించింది. ఆల్ఫా పార్టికల్ ఎక్స్-రే స్పెక్ట్రోమీటర్ (ఏపీఎక్స్ఎస్) చంద్రుని ఉపరితలం రసాయన కూర్పు, ఖనిజ సంబంధమైన కూర్పును ఊహించడం లక్ష్యంగా పెట్టుకుంది. లేజర్-ప్రేరిత బ్రేక్డౌన్ స్పెక్ట్రోస్కోప్ (ఎల్ఐబీఎస్) చంద్రుని ల్యాండింగ్ సైట్ చుట్టూ ఉన్న చంద్రుని నేల, రాళ్ల మూలక కూర్పు (ఇ అజూ, ఖీజీ, ఓ, ఇ, ఖీజీ, ఉ)ని గుర్తించడానికి ప్రయత్నిస్తుంది. ల్యాండర్ పేలోడ్లు ఐఔఖీఅ, ఖఆఏఅ, ఇజ్ఖీఖీఉలను ఆన్ చేసినట్లు ఇస్రో గురువారం తెలిపింది. ఐఔఖీఅ పేలోడ్ ల్యాండింగ్ సైట్ చుట్టూ భూకంప కార్యకలాపాలను కొలుస్తుంది. ఖఆఏఅ చంద్రుని చుట్టూ ఉన్న ప్లాస్మా వాతావరణాన్ని అధ్యయనం చేస్తుంది. ఇజ్ఖీఖీఉ పేలోడ్ చంద్రుని ఉపరితల ఉష్ణ లక్షణాలను కొలుస్తుంది.

## నేడు బెంగళూరుకు ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, ఆగస్టు 25 : చంద్రునిపైకి విజయవంతంగా చేపట్టిన చంద్రయాన్-3 మిషన్ ఇస్రో బృందానికి అభినందనలు తెలిపేందుకు ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఉదయం బెంగళూరుకు రానున్నారు. ఇస్రో శాస్త్రవేత్తలను ప్రధాని మోడీ అభినందించనున్నారు. చంద్రయాన్-3 ప్రయోగంలోని విక్రమ్ ల్యాండర్ చంద్రునిపై విజయవంతంగా దిగిన సమయంలో భారత్లో లేని ప్రధాని మోడీ.. ఈ అద్భుత ఘట్టాన్ని వర్చువల్‌గా తిలకించారు. అయితే విదేశాల నుంచి తిరిగి రాగానే ఇస్రో శాస్త్రవేత్తల వద్దకు వెళ్లి అభినందనలు తెలపనున్నారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) సైంటిస్టులను స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రధాని మోడీ శనివారం కర్ణాటకలో పర్యటించనున్నారు. ప్రధాని ఇస్రో టెలిమెట్రీ ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్వర్క్ వద్ద ఒక గంట గడపనున్నారు. అనంతరం ఇస్రో శాస్త్రవేత్తలతో భేటీ కానున్నారు. బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రధానికి స్వాగతం పలకనున్నారు. ఉదయం 7గంటల నుంచి 8 గంటల వరకు ఈ కార్యక్రమం జరగనుంది. ఆ తర్వాత ఉదయం 8.05 గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి 8.35 గంటలకు ఢిల్లీకి చేరుకుంటారని ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. ఈ క్రమంలోనే ప్రధాని పర్యటనకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఒడిశా రైలు దుర్ఘటన..

- కీలక వివరాలు వెల్లడించిన సీబీఐ



ఢిల్లీ: దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఒడిశా రైలు దుర్ఘటనకు అనుమతులు లేని మరమ్మతులు చేపట్టడమే కారణమని కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ వెల్లడించింది. సీనియర్ సెక్షన్ ఇంజినీర్ (సిగ్నల్ ఇన్చార్జి) అరుణ్ కుమార్ మహంత.. ఉన్నతాధికారుల నుంచి సరైన అనుమతులు తీసుకోకుండా క్షేత్ర స్థాయిలో మరమ్మతులు చేయించారని తెలిపింది. ఈ మేరకు ప్రత్యేక న్యాయస్థానానికి సీబీఐ వివరించింది. రైలు దుర్ఘటనకు సంబంధించి సీబీఐ అరెస్టు చేసిన ముగ్గురిలో ఒకరైన అరుణ్ కుమార్ మహంత తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ భువనేశ్వర్లోని సీబీఐ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ ఇవాళ విచారణ జరిగింది. దీనిని సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. బహానగా బజార్ స్టేషన్ సమీపంలో ప్రమాదం జరిగిన 94వ క్రాసింగ్ లెవెల్ గేట్ వద్ద మరమ్మతు పనులు మహంత సమక్షంలోనే జరిగాయని కోర్టుకు వివరించింది. దీనికోసం ఆయన సీనియర్ డివిజనల్ ఇంజినీర్ (సిగ్నల్ అండ్ టెలికం) నుంచి అనుమతులు గానీ, సర్క్యూట్ చిత్రంగానీ తీసుకోలేదని తెలిపింది. గేట్ నెంబరు 79 వద్ద మరమ్మతులకు ఉపయోగించిన సర్క్యూట్ చిత్రం ఆధారంగానే ఇక్కడ మరమ్మతులు చేసినట్లు తమ దర్యాప్తులో తేలిందని వివరించింది. పనులు జరుగుతున్నప్పుడు మహంత అక్కడే ఉన్నారని, ఆయన ఆధ్వర్యంలోనే మరమ్మతులు చేపట్టారని, అందువల్ల ఆయనకు బెయిల్ మంజూరు చేయొద్దని కోరారు. మహంత తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ప్రమాదానికి కారణంగా భావిస్తున్న లెవెల్ క్రాసింగ్ గేట్ గత కొంత కాలంగా సరిగా పని చేయడం లేదని, ఆ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన చర్యలు తీసుకోలేదని కోర్టుకు తెలిపారు. పర్యవేక్షణ పనిని ఇతర వ్యక్తులకు అప్పగించారని, అందువల్ల ప్రమాదానికి మహంత బాధ్యుడు కాదని అన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం మహంతకు బెయిల్ నిరాకరించింది. సిగ్నల్, ఇంటర్లాకింగ్ ఇన్స్టాలేషన్లను పరీక్షించడం, సరిదిద్దడం, మార్పులు చేయడం పిటిషనర్ (మహంత) విధుల్లో భాగమని పేర్కొంది. ఉన్నతాధికారులు ఆమోదించిన సూచనలకు అనుగుణంగా అతడు బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉండేదని అభిప్రాయపడింది. అందులో విఫలమైనందువల్లే.. 296 మందికి పైగా ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని తెలిపింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం.. ఈ ప్రమాదానికి మహంతానే ప్రధాన కారకుడని కోర్టు భావిస్తోందని పేర్కొంది. జూన్ 2న ఒడిశాలోని బాలేశ్వర్ సమీపంలో బహానగా బజార్ స్టేషన్ వద్ద జరిగిన ఘోర రైలు ప్రమాదంలో 296 మంది ప్రాణాలు కోల్పోగా.. వెయ్యి మందికిపైగా క్షతగాత్రులైన సంగతి తెలిసిందే. షాలీమార్-చెన్నై కోరమాండల్ సూపర్ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు మెయిన్లైన్లోకి వెళ్లడానికి సిబ్బంది గ్రీన్సిగ్నల్ ఇచ్చి, వెనక్కి తీసుకున్నారు. దీంతో ఆ రైలు లూప్లైన్లోకి వెళ్లి అప్పటికే అక్కడ ఆగి ఉన్న గూడ్సురైలును ఢీకొట్టింది. ఆ తీవ్రతకు కోరమాండల్లోని కొన్ని బోగీలు ఎగిరి, పక్కనున్న ట్రాకుపై పడ్డాయి. అదే సమయంలో ఆ మార్గంలో దూసుకువస్తున్న బెంగళూరు-హౌవ్డా సూపర్ఫాస్ట్ రైలు వాటిని ఢీకొట్టి పట్టాలు తప్పింది. ఇదంతా క్షణాల్లో జరిగిపోవడంతో పెను విషాదం చోటుచేసుకుంది. కేంద్రం సిఫారసు మేరకు రంగంలోకి దిగిన సీబీఐ ముగ్గురిని అరెస్టు చేసింది. అరెస్టయిన వారిలో సెక్షన్ ఇంజినీర్ (సిగ్నల్) అరుణ్ కుమార్ మహంత, సెక్షన్ ఇంజినీర్ మొహమ్మద్ ఆమిర్ ఖాన్, టెక్నీషియన్ పప్పు కుమార్లు ఉన్నారు.

## బ్రిక్స్ నేతలకు మోడీ ఖరీదైన బహుమతులు

జొహన్నెస్‌బర్గ్, ఆగస్టు 25 : బ్రిక్స్ సదస్సులో పాల్గొన్న వివిధ దేశాల నేతలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అత్యంత ఆకర్షణీయమైన బహుమతులను ఇచ్చారు. భారత దేశ సంస్కృతి, వారసత్వాల ఔన్నత్యాన్ని ఈ బహుమతులు ప్రతిబింబిస్తున్నాయి. అత్యంత ఖరీదైనవే గాకుండా అందంగానూ ఉన్నాయి. వీటిలో తెలంగాణలో ప్రసిద్ధి పొందిన సురహి కూడా ఉంది. తెలంగాణకు చెందిన సురహి (పొడవైన మెడ ఉండే కూజా)ల జతను దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసాకు ఇచ్చారు. ఆయన సతీమణి త్షెపో మొట్సెపేకి నాగాలాండ్‌లో తయారైన శాలువను బహూకరించారు. ఈ సురహి సృష్టి పూర్తిగా భారత దేశంలోనే జరిగింది. కర్ణాటకలోని బీదర్‌లో 500 ఏళ్ల క్రితం మొదట దీనిని తయారు చేశారు. జింక్, రాగి, ఇతర నాన్ ఫెర్రస్ లోహాలతో దీనిని తయారు చేస్తారు. బీదర్ కోటలో ఉండే ప్రత్యేకమైన మట్టికి విశిష్ట ఆక్సీకరణ లక్షణాలు ఉంటాయి. ఈ మట్టిని దీని తయారీలో ఉపయోగిస్తారు. జింక్ లోహం అత్యంత ఆకర్షణీయమైన నలుపు రంగులో కనిపించడానికి ఇది దోహద పడుతుంది. నలుపు నేపథ్యంలో స్పష్టంగా కనిపించేవిధంగా స్వచ్ఛమైన వెండిని తాపడం చేస్తారు. నాగాలాండ్ శాలువలకు శతాబ్దాల చరిత్ర ఉంది. ఇక్కడి గిరిజనులు ఈ శాలువలను తయారు చేస్తారు. అద్భుతమైన కళా నైపుణ్యం దీనిలో కనిపిస్తుంది. తళతళ మెరిసే రంగులు, మిరుమిట్లుగొలిపే డిజైన్లు, సంప్రదాయ చేనేత నైపుణ్యం వీటిలో కనిపిస్తాయి. నాగాలాండ్ గిరిజనులకు ఈ నైపుణ్యాలు వారసత్వంగా ఒక తరం నుంచి మరొక తరానికి లభిస్తాయి. బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లుల డా సిల్వకు మధ్య ప్రదేశ్‌లో తయారైన గోండ్ పెయింటింగ్‌ను మోదీ బహూకరించారు. గిరిజన కళారూపాల్లో గోండ్ చిత్రకళ ఒకటి. గోండ్ అంటే పచ్చని పర్వతం అని అర్థం. స్థానికంగా దొరికే సహజసిద్ధమైన రంగులు, చార్‌కోల్, రంగు మట్టి, ఆకులు, ఆవు పేడ, లైమ్‌స్టోన్ పౌడర్ వంటివాటితో ఈ చిత్రాలను రూపొందిస్తారు.

## ప్రధాని మోదీకి 'గ్రీస్ పురస్కారం'

ఏథెన్స్, ఆగస్టు 25 : భారత్- గ్రీస్ దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి రెట్టింపు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. గ్రీస్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ శుక్రవారం ఆ దేశ ప్రధాని కిరియాకోస్ మిత్సోటాకిస్తో భేటీ అయ్యారు. అనంతరం మాట్లాడుతూ.. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, సాంకేతికత, మౌలిక సదుపాయాలు, విద్య, డిజిటల్ చెల్లింపులు, ఫార్మా, పర్యాటకం, వ్యవసాయం తదితర రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంచుకోవాలని నిర్ణయించినట్లు చెప్పారు. భారత్- గ్రీస్ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామిగా ముందుకు తీసుకెళ్లేందుకు ఇరువురం అంగీకరించినట్లు వెల్లడించారు. 'ఇరుదేశాల మధ్య రక్షణ పారిశ్రామిక సహకారాన్ని బలోపేతం చేసేందుకు అంగీకరించాం. జాతీయ భద్రతా సలహాదారుల స్థాయిలో చర్చల వ్యవస్థ ఏర్పాటుకు ముందుకొచ్చాం. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంపైనా దృష్టి సారించాం. భారత్, గ్రీస్‌ల మధ్య నైపుణ్య వలసలను సులభతరం చేసేందుకు ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని నిర్ణయించాం' అని ప్రధాని మోదీ తెలిపారు. ఉక్రెయిన్ సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ.. దౌత్యం, చర్చల ద్వారా సమస్య పరిష్కారానికి ఇరు దేశాలు మద్దతు ఇస్తాయన్నారు. కొన్నేళ్లుగా భారత్తో తమ సంబంధాలు చాలా మెరుగుపడ్డాయని.. రెండు దేశాల మధ్య ఆర్థిక, రక్షణ, పర్యాటక రంగాల్లో విస్తృత సహకారానికి అవకాశం ఉందని గ్రీస్ ప్రధాని మిత్సోటాకిస్ అన్నారు. అంతకుముందు ప్రధాని మోదీ.. గ్రీస్ అధ్యక్షురాలు కాథెరినా ఎన్ సకెల్లారోపౌలౌతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి గ్రీస్ 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ హానర్' పురస్కారం ప్రదానం చేశారు. ఇది దేశంలో రెండో అత్యున్నత పౌర పురస్కారం. ఈ విషయంలో గ్రీస్ ప్రజలకు, అధ్యక్షురాలికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. గ్రీస్ ప్రజలకు భారత్ పట్ల ఉన్న గౌరవాన్ని ఇది తెలియజేస్తోందన్నారు. ఇదిలా ఉండగా.. దక్షిణాఫ్రికాలో బ్రిక్స్ సమావేశాన్ని ముగించుకున్న ప్రధాని మోదీ.. ప్రస్తుతం గ్రీస్లో పర్యటిస్తోన్న విషయం తెలిసిందే. 40 ఏళ్లలో ఒక భారత ప్రధాని ఈ దేశంలో పర్యటించడం ఇదే తొలిసారి.

## భారత్ చైనా సంబంధాలు బలపడాలి.. : జిన్‌పింగ్

జోహన్నెస్‌బర్గ్, ఆగస్టు 25 : భారత్ అభ్యర్థన మేరకే భారత ప్రధాని నరేంద్ర మోదీ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారని చైనా విదేశాంగ శాఖ తెలిపిన దాంట్లో వాస్తవం లేదని.. వాస్తవానికి ద్వైపాక్షిక చర్చల గురించి అభ్యర్థించింది చైనాయేనని అది ఇంకా పెండింగ్లోనే ఉందని తెలిపింది భారత విదేశాంగ శాఖ. జోహన్నెస్‌బర్గ్ వేదికగా జరిగిన బ్రిక్స్ సమావేశాల సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కొద్దిసేపు మాట్లాడుతూ కనిపించారు. అది కూడా వేదిక నుండి కిందకు దిగుతున్న వేళ చిన్నగా అడుగులేస్తూ క్లుప్తంగా సంభాషించారు. ఇదే వేదికపై మోదీ జిన్‌పింగ్ ద్వైపాక్షిక సమేవేశంలో పాల్గొంటారని ముందుగా వార్తలు వచ్చినప్పటికీ సమావేశాల్లో ఇరు దేశాల నేతలు ఎక్కడా ప్రత్యేక చర్చల్లో పాల్గొనలేదు. అనధికారికంగా మాత్రం కొద్దిసేపు సంభాషించారు. భారత ప్రధాని, చైనా అధ్యక్షుడు మధ్య జరిగిన అనధికారిక సంభాషణలో ఇరువురు వాస్తవాధీన రేఖ వద్ద బలగాలను తొలగించి ఉద్రిక్తతను తొలగించే విషయమైన చర్చించినట్లు తెలిపారు భారత విదేశాంగ కార్యదర్శి వినయ్ ఖ్వాత్రా. జూన్ 2020లో తూర్పు లడఖ్లోని గాల్వాన్ లోయ వద్ద ఇరుదేశాల సైనికుల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత ప్రధాని సరిహద్దు వెంబడి పరిష్కారం కాని అనేక సమస్యల ప్రస్తావన కూడా తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇక ద్వైపాక్షిక చర్చల ప్రస్తావన తీసుకొచ్చింది చైనాయేనని భారత్ ఇంకా ఆ విషయమై నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. ఇదిలా ఉండగా చైనా విదేశాంగ శాఖ మాత్రం భారత్ అభ్యర్థన మేరకే చైనా అధ్యక్షుడు భారత ప్రధానితో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారని.. ప్రజల ఉమ్మడి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపరచే అంశమై మాట్లాడినట్లు తెలిపింది. రెండు దేశాల మధ్య శాంతిని, స్థిరత్వాన్ని నెలకొల్పితేనే ప్రపంచాభివృద్ధితో పాటు దేశాభివృద్ధికి కూడా సాధ్యమవుతుందన్నారని చైనా విదేశాంగ శాఖ తెలిపింది.

## వడ్డెర్లపై దాడి చేయడం హేయమైన చర్య



పెనుకొండ, ఆగష్టు 25, మనంన్యూస్ : వడ్డెర్లపై దాడి చేయడం హేమమైన చర్య అని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్మన్, వడ్డెర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవల్ల మురళి, రాష్ట్ర వడ్డెర సంఘం ప్రధాన కార్యదర్శి కొల్లకుంట అంజినప్పలు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో వడ్డెర సంఘం నాయకులతో సమావేశంను నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 11వ తేదీన గోరంట్ల మండలం వెంకటరమణ పల్లిలో వడ్డెర్ల పై జరిగిన దాడిని నిరసిస్తూ, అదేవిధంగా రాష్ర వ్యాప్తంగా వడ్డెర్లపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28వ తేదీన గోరంట్ల పట్టణంలో సోమవారం శాంతి ర్యాలీని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాల నుండి ప్రతి వడ్డెర బిడ్డ తరలిరావాలని పిలుపునిచ్చారు. వడ్డెర్ల సత్తా ఏమిటో ఆరోజు రాష్ట్రవ్యాప్తంగా తెలిసేలా చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. యావత్ తెలుగు రాష్ట్రాల ప్రజలు అసహ్యించుకునేలా అగ్రవర్ణ కులాలు మన వడ్డెర జాతి పైన దాడి చేయడం హేమమైన చర్య అన్నారు. పార్టీలకు అతీతంగా సంఘాలకు అతీతంగా వడ్డెర్లందరూ కలసికట్టుగా 28వ తేదీ గోరంట్లలో నిర్వహించే శాంతి ర్యాలీకి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటగిరి పాళ్యం శ్రీనివాసులు, వడ్డెర సాధికార రాష్ట్ర డైరెక్టర్ పరిగి హనుమయ్య, మునికుమార్ కడప రామాంజి, పెద్దన్న, చిలకమారి పల్లి రామాజినేయులు, రోడ్డు శ్రీనివాసులు, పరశురామ్, హనుమన్న, శివరాం, సత్తి, గంగాధరప్ప తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ లింక్ రోడ్ పనులు పూర్తి చేయాలి

- జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్



అనంతపురం, ఆగష్టు 25, మనంన్యూస్ : అనంతపురం నగరంలోని అర్బన్ లింక్ రోడ్ భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో అర్బన్ లింక్ రోడ్ భూసేకరణ పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. అర్బన్ లింక్ రోడ్ భూసేకరణలో భాగంగా భవనాలు, మెజర్మెంట్స్ పనులు సక్రమంగా చేపట్టాలన్నారు. భవనాల యజమానులకు పరిహారం సక్రమంగా అందేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా భవనాల యజమానులతో మాట్లాడి అర్బన్ లింక్ రోడ్‌లో భాగంగా తొలగింపు స్థానంలో ఏవేవి ఉన్నాయో, ఎక్కడ వరకు భవనాల తొలగింపు జరగనుంది అనేది పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రమణారెడ్డి, తహసిల్దార్ శ్రీధర్ మూర్తి, నేషనల్ హైవే ఈఈ, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

- అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు చిత్రా వెంకటేష్



రాప్తాడు, ఆగస్టు 25, మనం న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభి వద్ధికి కషి చేస్తానని అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు చిత్రా వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్ద పీతం వేస్తుం దన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కుల మతాల కచ్చితంగా సంక్షేమ పలాలు అందరికీ అందజే స్తున్నార న్నారు. ఎన్నికల హామీలను ఇప్పటివరకు 99 శాతం అమలు చేసిన ఘనత ఒక జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. గత ప్రభు త్వంలో అపద్దాల హామీలు ఇచ్చి ఏ ఒక్కటి కూడా అమలు చేసిన పాపాన పోలేద న్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో మరోసారి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు, కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో న్యాయం జరుగుతుంద న్నారు. తనను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికకు చేసేందుకు సహకరించి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్‌కి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పైల నరసింహ య్యకు, ఎమ్మెల్యే సోదరులు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి, తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డికి అలాగే నాయకులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలుపు తున్నాను అన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీ వరలక్ష్మీ దేవి వ్రతం

కర్నూలు,ఆగస్టు 25, మనం న్యూస్ : పవిత్ర నిజశ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున హిందూ స్త్రీలు, ముత్తైదువులంతా అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రీ వర మహాలక్ష్మి దేవిని పూజించుకుంటారని తద్వారా దీర్ఘ సౌమాంగల్యం ఆయురారోగ్య ఐశ్వర్య అభివద్ధి కలుగుతుందని ఆర్యోక్తి. అందువల్ల శుక్రవారం సా 6:30 గం.లకు విశ్వహిందూ పరిషత్ మాతశక్తి విభాగం ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామి ప్రఖండ పరిధిలోని శ్రీ సద్గురు త్యాగరాజ సీతారామాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది కర్నూలు నగర మాతశక్తి కన్వీనర్ భార్గవి ఆధ్వర్యంలో మాత శక్తి సహ సంయోజక లావణ్య మాత శక్తి సత్సంగ కన్వీనర్ పరమేశ్వరి , దుర్గా వాహిని సాహసంయోజిక రాజేశ్వరిలు వచ్చిన మాతమూర్తులు అందరిని కూడా వరుసక్రమంలో కూర్చోబెట్టి సామూహిక కుంకుమార్చన, పంచామతాభిషేకం, 108 లక్ష్మీదేవి నామాలతో పుష్పార్చన, మహా మంగళహారతి ,మహా నైవేద్యం, నిర్వహించారు స్త్రీలందరూ కూడా ఆ లక్ష్మీదేవి అనుగ్రహాన్ని కోరుతూ పాటలు పాడి తమ భక్తిని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో షరీన్ నగర్ ఆలయ పరిధిలోని మాతమూర్తులు యువతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అక్రమ నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరు : సీపీఐ జగదీష్



గుంతకల్లు, ఆగస్టు 25, మనంన్యూస్ : అర్హులైన ప్రజలకు ఇళ్ళ స్థలాల కోసం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఇచ్చిన అర్జీలు పరిష్కరించడం అధికారులకు చేతగాక 144 సెక్షన్ విధించి రాత్రికి రాత్రే సిపిఐ నాయకులను అక్రమ నిర్బంధాలు అరెస్టులు చేయడం ఈ ప్రభుత్వానికి చాలా సిగ్గుచేటు అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తి లేదు పేద ప్రజలకు భూమి పంచే తీరుతాం అని సిపిఐ నాయకులు పేర్కొన్నారు. సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షతన గుంతకల్లు రైల్వే గ్రౌండ్ దగ్గర ఉన్న ఆవరణం నందు ఇండ్ల స్థలాల లబ్ధిదారులందరిని ఐక్యం చేసి వీరికి అండగా సిపిఐ పార్టీ ఉంటుందని ప్రభుత్వాన్ని నాయకులు హెచ్చరించారు. అర్హులైన ప్రజలందరికీ ఇంటి స్థలాలు కేటాయించి ప్రభుత్వమే ఇంటిని నిర్మించి ఇవ్వాలని, అదేవిధంగా జగనన్న ఇండ్ల నిర్మించుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం తరహాలో నాలుగు లక్ష రూపాయలు ఇంటి రుణాలు ఇవ్వాలని టిడ్కో ఇండ్లు వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకి ఇవ్వాలని పలుమార్లు లబ్ధిదారులచే మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్ పర్సన్ తాసిల్దార్ కార్యాలయాలకు అర్జీలు ఇచ్చిన పరిష్కారాలు మాత్రం జరగలేదు. వైయస్సార్ ప్రభుత్వం గద్దనెక్కినపుడు నుంచి నేటి వరకు ఎవరికైతే ఇంటి స్థలం లేదో అర్హులైన ప్రతి ఒక్కరికి 90 రోజుల్లో ఇంటి స్థలం ఇస్తామని చెప్పిన జీవో ఉత్తుత్తిదే అని గత ప్రభుత్వాలు ఇచ్చిన నివేశ స్థలాల పట్టాలను రద్దు చేసింది జగన్ ప్రభుత్వమేనని మరి పట్టాలు రద్దు అయిన పేద ప్రజల పరిస్థితి ఏమిటి మీరిచ్చే 47 గజాల స్థలం మీ ఎమ్మెల్యేల బాత్రూం అంత కూడా లేవు ఆ ఇంటిలో తల్లి పిల్లల కాపురం ఎంత దుర్భరంగా ఉంటుందో ఆలోచించారా అందువల్లనే ప్రభుత్వ భూములను ఆక్రమించి పేదలకు పంచుతామంటే 144 సెక్షన్ ముందోస్తు అరెస్టులు చేసి సిపిఐ కార్యకర్తలను నాయకులను ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నారని కామ్రేడ్ జగదీష్ హెచ్చరించారు. మా పార్టీ నాయకులైన సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి నియోజకవర్గ సహాయ కార్యదర్శి మహేష్ మండల కార్యదర్శి రాము రాయల్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకట నాయక్ సీపీఐ నాయకులు ఉమర్ భాష గడ్డం వెంకటేష్ మేకానికి వలి దభాల మాబు లను అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేయడం చాలా దారుణమని సిగ్గుచేటు అని గుంతకల్లులో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పంచేవరకు ఈ పోరాటం ఆపేది లేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల్లో ఎర్ర జండాలను నాటి భూ పోరాటానికి నడుం బిగించారు. ముందుగా కసాపురం రోడ్డులోని సర్వేనంబర్ 315, 318లలో ఉన్న 4ఎకరాల భూమిలో పేద ప్రజలకు స్థలాలు ఇవ్వాలి పేద ప్రజలు నివేశ స్థలాలు ఇచ్చిన నివేశస్థలాలలో ఇల్లు ఒరిజినల్ పట్టాలను హౌసింగ్ డిపార్ట్మెంట్‌కు పంపి ఇల్లు నిర్మిస్తామనీ అప్పుడు ప్రభుత్వాలు చెప్పి పూర్తిస్థాయిలో ఇల్లు నిర్మాణం చేయకుండానే అధికారం కోల్పోయారు దానికి ప్రజలు ఎలా బాధ్యులవుతారు. ప్రజల పేర్లను కంప్యూటర్‌లో ఇప్పటికీ తొలగించకుండా వైయస్సార్ ప్రభుత్వం వారికి అన్యాయం చేస్తుంది. అందువల్ల అర్హులుగా వారి పేరు నమోదు కావడం లేదు ఈ సాంకేతిక సమస్యను పరిష్కరించాలని గతంలో ఎన్నో సార్లు అధికారులకు విన్నవించిన వారు పెడచెవిన పెట్టారు అందుకే ఆచరణలో పెట్టామని సిపిఐ నాయకులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న తాసిల్దార్ రాము మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలను విచారించి 15 రోజులు పట్టాల మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. పరిష్కరించకపోతే ప్రభుత్వ భూమిని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పంచుతామని మరోసారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గోపీనాథ్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు సిపిఐ నాయకులు మురళీకష్ణ మల్లయ్య ప్రజానాట్య మండల జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప ప్రజానాట్యమండలి పట్టణ కార్యదర్శి పుల్లయ్య ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు వినోదు ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అఖిల్ ఏఐవైఎఫ్ నాయకులు వంశీ నందు ఆటో యూనియన్ నాయకులు శివ రమేష్ నూర్ మొహమ్మద్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సీడీపీఓపై అవినీతి ఆరోపణలు

- మండలం వానవోలులో ఆయాకు పదోన్నతి వివాదాస్పదం
- 3 లక్షలు తీసుకొని అంగన్వాడీ ఆయాకు వర్కర్‌గా పదోన్నతి ఇచ్చినట్లు కలెక్టర్, ఆర్జేడీకి ఫిర్యాదు
- సర్పంచ్, గ్రామస్థుల ఫిర్యాదు మేరకు విచారణకు ఆదేశం
- సబ్ కలెక్టర్ కార్తీక్‌ను విచారణాధికారిగా నియామకం



గోరంట్ల, ఆగస్టు 25, మనంన్యూస్ : సోమందేపల్లి సీడీపీఓ అనూరాధపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సోమందేపల్లి ప్రాజెక్టు పరిధిలో గోరంట్ల మండలపరిధిలోని వానవోలులో ఆయాకు పదోన్నతి వివాదాస్పదంగా మారింది. ఏకంగా రూ.3లక్షలు తీసుకొని అంగన్వాడీ ఆయాకు వర్కర్‌గా పదోన్నతి ఇచ్చినట్లు కలెక్టర్, ఆర్జేడీలకు సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్థుల ఫిర్యాదు చేసారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు విచారణకు పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్‌కు విచారణాధికారిగా నియామకం చేశారు. అంగన్వాడి టీచర్ సుబ్బ నరసమ్మ గత మే నెలలో రిటైర్డ్ కావడంతో అంగన్వాడి సెంటర్‌లోనే ఆయాగా పనిచేస్తున్న ఎం.శోభకు మూడు రోజుల క్రితం అంగన్వాడీ టీచర్‌గా ఆర్డర్ కాపీని ఉన్నతాధికారులు అందజేశారు. అయితే ఆయాగా సరిగా పనిచేయలేని ఆమెకు అంగన్వాడి టీచరుగా ప్రమోషన్ ఇస్తే ఇంకా ఆమె ఏమి పని చేస్తుందని ఆమెపై ఆరోపిస్తూ.. స్థానిక సర్పంచ్ శ్రీరాములు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని వాసవోలు గ్రామము అంగన్ వాడి సెంటరు-1లో పనిచేయుచున్న అంగన్వాడి టీచరు రిటైర్డు అయినందువలన ఆయాగా అంగన్వాడి సెంటర్‌లోనే పనిచేస్తున్న ఎం. శోభ అనే ఆమెకు 23 వ తేదీ గత బుధవారం సోమందేపల్లి సీడీపీఓ అనురాధ రూ.3లక్షలు డబ్బులు తీసుకొని అంగన్వాడి ఆయా శోభను అంగన్ వాడి టీచరుగా ప్రమోషన్ ఇచ్చినట్లు ఆరోపిస్తున్నారు. కానీ ఆయాగా సెంటర్లో పిల్లలను, బాలింతలను, గర్భవతులను సరిగా చూచుకోవడంలేదని, పలుమార్లు ఈ విషయమై సిడిపిఓకు పిర్యాదు చేసామని, కానీ సీడీపీఓ నుండి ఎలాంటి స్పందనలేదని, కావున ఈమెకు ఇచ్చిన ప్రమోషన్ రద్దుపరచి సరైన వారిని అంగన్వాడి టీచరుగా నియమించాలని గ్రామ సర్పంచ్ శ్రీరాములు, గ్రామ ప్రజలు తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్ అరుణ్ బాబు స్పందించి వెంటనే సీడీపీఓతో పిలిపించి, విచారణ చేపట్టాలని పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తిక్‌కు అదేశించారు. ఈ విషయంపై సీడీపీఓ అనురాధను వివరణ కోరగా.. గత రెండేళ్ల నుండి ఆయాగా శోభ పనిచేస్తుందని, ఎలాంటి సమస్య లేదని, అయితే అన్ని అర్హతలు ఉండడంతో పాటు గత మే నెలలో అంగన్వాడీ టీచర్ సుబ్బ నరసమ్మ రిటైర్డ్ కావడంతోపాటు ఆయా తనకు టీచర్ ప్రమోషన్ కావాలని కలెక్టర్ గ్రీవెన్స్ కూడా వెళ్లిందని, దీంతో ఆమెకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత మూడు రోజుల క్రితం అంగన్వాడీ టీచర్‌గా ప్రమోషన్ ఇస్తూ ఆర్డర్ కాపీని అందజేయడం జరిగిందన్నారు. ఎవరు ఎవరికి డబ్బులు ఇవ్వలేదని అనవసరంగా దీనిని రాజకీయం చేస్తున్నారని ఆమె తెలిపారు.

## ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా వాల్మీకులకు రిజర్వేషన్లు అమలు



గోరంట్ల, ఆగస్టు 25, మనం న్యూస్ : వాల్మీకి రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ నేతత్వంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సమావేశానికి దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వాల్మీకి సంఘ పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు రాష్ట్ర అధ్యక్షుడు బోయ లక్ష్మీనారాయణ తోపాటు రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ నేషనల్ ప్రెసిడెంట్ చండీగఢ్ రాష్ట్రానికి చెందిన దిల్ బాగ్ టంక్, అలాగే నేషనల్ సెక్రటరీ పంజాబ్‌లోని అమత్ సర్ చెందిన అశోక్ మల్హోత్రా, జాతీయ ఉపాధ్యక్షులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆకాష్ రాజ్ తదితరులు ముఖ్య అతిథులకు హాజరయ్యారు. పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో శుక్రవారం రాష్ట్ర స్థాయి వాల్మీకి రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బోయ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జాతీయ నాయకులు మాట్లాడుతూ.. దేశంలోని ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా వాల్మీకి, బోయలకు రిజర్వేషన్లు రకరకాలుగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. అయితే బోయలు ఆదివాసులుగా జీవనం సాగించుకుంటున్నారని ఒక ఆంధ్రప్రదేశ్లో పరిశీలిస్తే ఎస్సీలుగాను, బీసీలుగాను ఉన్నారని స్వతంత్రం కాలపుమునుపే బోయలు ఎస్టీలుగా ఉన్నారని సొంత రిజర్వేషన్ సాధన కోసం ప్రతి ఒక్కరు పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, మునీంద్ర, నెల్లూరు జిల్లా అధ్యక్షులు రామకష్ణ, గుంటూరు, తెనాలికి చెందిన గోపికష్ణ, లతోపాటు స్థానికులు రమేష్, కేశవ, బోయకొండ గంగరాజు, చిలమత్తూరు జయచంద్ర, వెంకటరమణ, రైతు సంఘం అధ్యక్షులు మురళి, ధర్మారం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి



నంద్యాల, ఆగస్టు 25, మనం న్యూస్ : రాష్ట ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయుల హెల్త్ స్కీమ్‌లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఈ హెచ్ ఎస్ స్టీరింగ్ కమిటీ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం నంద్యాల జిల్లా కలెక్టర్ అధ్యక్షతన స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు క్రింది సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారి డిమాండ్లివి :

1. నంద్యాల జిల్లాలోని ఈహెచ్ఎస్ ఆసుపత్రులు జాబితా మరియు వాటిలో లభించే వైద్య సౌకర్యం తెలియజేయాలి.
2. కార్పొరేట్ ఆసుపత్రిలో అన్ని రకాల జబ్బులకు వైద్యము అందించాలి.
3. నంద్యాల ప్రభుత్వ వైద్యశాల నందు సాయంత్రం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక ఓ. పి. ఏర్పాటు చేసి సక్రమంగా అమలు జరిగేటట్లుగా చూడాలి.
4. హైదరాబాద్, బెంగళూరు లాంటి నగరాలలో ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఈహెచ్ఎస్ సౌకర్యం కల్పించాలి.

రాష్ట్ర మరియు జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులను తక్షణమే చెల్లించేటట్లుగా ఏర్పాటు చేయాలి.

6. ఈ హెచ్ ఎస్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ వారు బకాయిలను చెల్లించాలి.

ఈ సమావేశంలో ఈ హెచ్ ఎస్ నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్. రూపేంద్ర నాథ్ రెడ్డి, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులు, ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు బి. మాధవ స్వామి, ఎస్ టి యు నంద్యాల జిల్లా అధ్యక్షులు అజాం బెగ్ ,ఎస్ టి యు జిల్లా నాయకులు డి. నాగేశ్వరావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కారు బోల్తా వ్యక్తి మృతి



ఓర్వకల్లు, ఆగస్టు 25, (మనం న్యూ స్): కారు బోల్తా పడి వ్యక్తి మృ తి చెందిన సంఘటన మండల పరిధి లోని 40వ నెంబర్ జాతీయ రహదా రిపై చోటు చేసుకుంది. ఎస్సై రాజారెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కడ ప జిల్లా దువ్వూరు మం డలం నీలపు రం గ్రామానికి చెందిన ఇడగొట్టు జయరాముడు (61) తన కుటుంబ సభ్యులతో కలిసి గురువారం కారులో హైదరాబాద్‌కు బయలు దేరారు. మార్గ మధ్యలో కాల్వబుగ్గ వద్ద బేతంచెర్ల మండలం బయనపల్లె గ్రామానికి చెందిన విష్ణు వర్ధన్ రెడ్డి అనే యువ కుడు తన బైకును నిర్లక్ష్యంగా డివైడర్ పైనుంచి రోడ్డు దాటి స్తుండగా బైకును తప్పించబోయి కారు రోడ్డు పక్కన ఉన్న గొయ్యిలో బోల్తా పడింది. ఈ ప్రమాదం లో కారులోని ఐదు మంది గాయపడగా, వారిలో జయరాము డు తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. శుక్రవారం మతుని కొడుకు గంగరాజు ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసు న్నట్లు ఎస్సై తెలిపారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకే...

- ఎస్సై రాజ్ కుమార్



ప్యాపిలి, ఆగష్టు 25, మనం న్యూస్ : వాహనదారులు నియమ నిబంధనలు తప్పనిసరి పాటించాలని ఎస్సై రాజ్ కుమార్ వాహనదారులకు సూచించారు. వాహనాల తనిఖీలలో భాగంగా వెంగళంపల్లి క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ నిర్వహించరు, పట్టణంలో ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా దవికరనపత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లాల్సి వస్తుందని ఎస్సై రాజ్ కుమార్ హెచ్చరించారు.

## రేపు రైఫిల్ షూటింగ్ పోటీలు

కర్నూలు స్పోర్ట్స్,ఆగస్టు 25,మనం న్యూస్ : కర్నూలు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బొల్లవరం రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి జాతీయ క్రీడా దినోత్సవం సంబరాల్లో భాగంగా ఈనెల 27వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఎయిర్ రైఫిల్ షూటింగ్ విభాగంలో బాలబాలికలకు అశోక్ నగర్‌లోని ఆర్కే రైఫిల్ షూటింగ్ అకాడమీ నందు పోటీలు నిర్వహిస్తున్నట్లు కర్నూలు జిల్లా రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఎం .ఎం.డి.భాషా తెలిపారు మరిన్ని వివరాల కొరకు రైఫిల్ షూటింగ్ కోచ్ రవికుమార్‌ని సెల్ నెంబర్ 8464 815130లో సంప్రదించవలసినదిగా కోరారు.

# ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

- వచ్చే ఎన్నికల్లో తెదేపా విజయం తథ్యం
- రైతాంగ సమస్యల పరిష్కారమే ధ్యేయం
- ఎన్టీఆర్ అంటే ప్రాణం
- జిల్లాలో మూత పడిన పరిశ్రమలు తెరిపిస్తాం
- వైయస్ జగన్ పాలనలో అభివద్ధి లేదు
- ఎన్నికల ముందు ఇచ్చిన సిపిఎస్ రద్దు హామీ అమలు చేయలేదు
- అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలం
- కర్నూలు పార్లమెంట్ తెదేపా ఆశావహ అభ్యర్థి నాగరాజు



కర్నూలు బ్యూరో, ఆగస్టు 25, మనం న్యూస్: ''..ఆయన అధ్యా పకుడు కావాలని లక్ష్యంతో ఉన్నత విద్యను అభ్యసించారు. అప్పట్లో అధ్యాపక పోస్టులు భర్తీ చేయకపోవడంతో ఇతర రంగాల వైపుదష్టి సారించారు. అయినా ఆశించిన ఫలితాలు దక్కకపోవడంతో ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ అటువైపు అడుగులు వేసేందుకు ఆయన ప్రస్తుత సిద్ధమ య్యారు. కర్నూలు సమీపంలోని పంచలింగాల గ్రామానికి చెందిన భూస్వామి బస్తిపాటి నాగభూషణం, మహానందమ్మ దంపతులకు జన్మించి న నాగరాజు 2024 లో కర్నూల్ పార్లమెంట్‌కు టిడిపి అభ్యర్థిగా పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. గతంలో కర్నూలు పార్లమెంటు నుండి అనేకమంది ఉద్దండులు పోటీ చేసి విజయం సాధించారు. ఈ నియో జకవర్గము నుండి పోటీ చేసేందుకు ఎమ్మెస్సీ బీఈడీ చేసిన నాగరాజు పోటీకి సిద్ధమయ్యారు. జిల్లాకు చెందిన పలువురు బీసీ నాయకులు కూడా ఆయన పేరును టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు దగ్గర ప్రస్తావించడంతో పార్టీ అధిష్టాన వర్గం కూడా కర్నూలు పార్లమెంటులో సర్వే కార్యక్రమాన్ని చేపట్టి బలాన్ని అంచనా వేస్తోంది. ఉన్నత విద్యను అభ్యసించిన నాగరాజు కొంతకాలం ప్రభుత్వ కళాశాలలో కాంట్రాక్ట్ అధ్యాపకులుగా మూడు సంవ త్సరాల పాటు 2005 సంవత్సరం వరకు పనిచేశారు. ఆ తర్వాత సినీ రంగంపై పట్టు సాధించేందుకు ప్రయత్నించారు. రాయలసీమ ఫ్యాక్షన్‌కు పెట్టింది పేరు. అయితే ఈ పేరును తొలగించేందుకు సినీ రంగాన్ని ఎ న్నుకున్నారు. రాయలసీమ లవ్‌స్టోరీ అనే చిత్రానికి నిర్మాతగా కూడా వ్య వహరించారు. ఈ రంగంలో రాణించలేమని భావించిన ఆయన రియల్ ఎస్టేట్ వ్యాపారం వైపు మొగ్గ చూపారు. ప్రస్తుతం ఈ రంగంలో సుమా రు 400 మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారు. చట్టబద్ధంగా మరింత ఎక్కువ సంఖ్యలో బడుగు బలహీన వర్గాలకు ప్రజా సేవ చేయా లని లక్ష్యంతో ఆయన రాజకీయరంగం వైపు అడుగులు వేస్తున్నారు. వివిధ ప్రజా సేవా కార్యక్రమాలతో కర్నూల్ పార్లమెంట్ ప్రజలకు మ రింత దగ్గరవుతున్నారు.పత్తికొండ, ఆదోని, ఆలూరు, తదితర ప్రాంతా లలో బలమైన కురువ సామాజిక వర్గం కలిగిన నాగరాజు, వచ్చే ఎన్నికల్లో కర్నూల్ పార్లమెంటుకు సమాయత్తమవుతున్నారు. ఈ నేపథ్యంలో మనందిన పత్రికకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు''.

**ప్రశ్న : రాజకీయాల్లోకి ఎందుకు రావాలనుకుంటున్నారు?**

నాగరాజు : వ్యక్తిగతంగా కొంతమందికే ప్రజా సేవ చేస్తాం. చట్టబద్ధంగా ప్రజాప్రతినిధిగా ఎక్కువ మందికి ప్రజా సేవ చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ బిల్డర్‌గా 400 మందికి ఉపాధి కల్పిస్తున్నాం. మరింత ఎక్కువమందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంతో రాజకీయ రంగా



న్ని ఎన్నుకున్న.ప్రజాసేవ చేయడం ద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని భావించాను.ఎమ్మెస్సీ బీఈడీ చేసి అధ్యాపకుడు కావాలని ఆశించా. అది కుదరలేదు.తర్వాత సినీ రంగాన్ని ఎంచుకున్న. ఇది కూడా అనుకూలించలేదు .

**ప్రశ్న : మీ రాజకీయ నేపథ్యం?**

నాగరాజు : కర్నూల్ రూరల్ మండలం పంచలింగాల ఎంపీటీసీగా ఎన్నికయ్యాను .ఇది కేవలం ఒక గ్రామానికి పరిమితం. కర్నూలు పారమెంట్ వ్యాప్తంగా సామాజిక సేవ కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న.

**ప్రశ్న : మీ కుటుంబం గురించి?**

నాగరాజు : ఇద్దరు అన్నలు, ఒక అక్క, ఒక చెల్లి. అమ్మ మహానందమ్మ, నాన్న నాగభూషణం భూస్వామి. భార్య జయసుధ, కుమారుడు కార్తీక్, కూతురు రిషిత. ఆదోని, ఆలూరు, పత్తికొండ తదితర ప్రాంతాల్లో బలమైన సామాజిక వర్గం ఉంది.బంధుత్వం కూడా ఆ నియోజక వర్గాలలో అధికంగా ఉంది. ప్రజా సేవ చేయడమే కరెక్ట్ అని పించింది. అందుకే ఈ రంగాన్ని ఎంచుకున్న

**ప్రశ్న : టిడిపి వైపు ఎందుకు మొగ్గు చూపుతున్నారు?**

నాగరాజు: దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అంటే చాలా ఇష్టం.అందుకే టిడిపి అంటే ప్రాణం, ఇష్టం.

**ప్రశ్న : వైయస్ జగన్ ప్రభుత్వం పనితీరు ఎలా ఉంది?**



నాగరాజు : వైయస్ జగన్ ప్రభుత్వ పాలనలో ఎ లాంటి అభివద్ధి కనిపించడంలేదు. కొత్తగా పరిశ్రమలు లేవు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలులేవు. సంక్షే మంతప్ప అభివద్ధి కనిపించడంలేదు. అన్ని రంగాలలో ప్రభుత్వం విఫలం చెందింది.సంక్షేమం, అభివద్ధి రెండు జోడెద్దుల వంటివి. ఇవి రెండు ఉంటేనే రాష్ట్ర అభివద్ధి చెందుతుంది. ముఖ్యమం త్రి కేవలం సంక్షేమానికే డబ్బులు ఖర్చు చేస్తు న్నారు. ఇలా ఉంటే అభి వద్ధి ఎలా చెందుతుంది

**ప్రశ్న : కురువలకు ఎంపీ టికెట్ ఇస్తారని ఎలా భావిస్తారు?**

నాగరాజు : కర్నూల్ పార్లమెంట్లో బీసీ జనాభా అధికంగా ఉంది. అందులో వాల్మీకుల తర్వాత కురువ సామాజిక వర్గం అధికంగా ఉంది .చట్టసభల్లో స్థానం కల్పించాలని తమ సామాజిక వర్గం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాల లోకేష్‌కు విజ్ఞప్తి చేస్తోంది.కర్నూల్ పార్లమెంటులో తమ సామాజిక వర్గం ఎక్కువగా ఉండటంతో పార్టీ టికెట్ కావాలని కోరుతున్నాం. టిడిపి అంటేనే బీసీల పార్టీ. బీసీలకు అధిక ప్రాధాన్యత ఉంటుంది.

**ప్రశ్న : కర్నూల్ పార్లమెంట్లో మీరు గుర్తించిన ప్రధాన సమస్యలు ఏమిటి?**

నాగరాజు : కర్నూలు పార్లమెంట్ ప్రధానంగా డ్రై ఏరియా. తుంగ



భద్ర నది కర్నూల్ పార్లమెంట్లో ప్రవహిస్తోంది. అయినా కర్నూల్ పార్లమెంటు ఇరిగేషన్ విషయంలో చాలా వెనుకబడి ఉంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రైతాంగానికి సాగు నిర్చేందుకు ఇరిగేషన్‌కి అత్యధిక ప్రాధాన్యత ఇస్తాం.తుంగభద్ర ఎగువ కాలువ ద్వారా అనంతపురం జిల్లాలోని ఆయకట్టుకు సాగునీరు లభిస్తుంది.తుంగభద్ర దిగువ కాలువ ద్వారా కర్నూలు పార్లమెంటు పరిధిలోని ఆయకట్టుకు సాగు నీరు లభిస్తుంది. అలాగే కర్నూల్ సమీపంలోని సుంకేసుల జలాశయం ద్వారా కర్నూలు, కడప జిల్లాలోని ఆయకట్టుకు సాగునీరు లభిస్తుంది అయితే ప్రస్తుతం ఇటు ఎల్, ఎల్ సికి గాని, అటు కేసి కాలువకు గానీ సాగునీటి విడుదల చేయడం లేదు. దీంతో రైతాంగం చాలా ఇబ్బందులకు గురవుతోంది. టిడిపి అధికారంలోకి వస్తే ప్రతి రైతాంగానికి, ప్రతి ఎకరాకు సాగు నీరు అందేలా చూస్తాం.మొదటి ప్రాధాన్యత కూడా అదే.

**ప్రశ్న : జిల్లాలో పరిశ్రమలు లేవు .మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటారు ?**

నాగరాజు : మూతపడిన పరిశ్రమల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటాం. అలాగే కొత్త పరిశ్రమల ఏర్పాటుకు టిడిపి ప్రభుత్వం చర్యలు తీసుకుని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది.

**ప్రశ్న : టిడిపి పై మీ అభిప్రాయం ఏమిటి ?**

నాగరాజు : వచ్చే ఎన్నికలలో టిడిపి విజయ అవకాశాలు ఎక్కువ. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రజా కంటకంగా మారిన వైసిపి ప్రభుత్వం ఓటమి తప్పదు

**ప్రశ్న : సీనియర్స్‌ను కాదని టిడిపిలో మీకు ఎంపీ టికెట్ ఎలా ఇస్తారు?**

నాగరాజు : పెద్దలు కూడా ఎంపీ టికెట్ ఆశిస్తుండవచ్చు. అయితే చట్ట సభల్లో బీసీలకు ప్రాధాన్యత ఇస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఈ మేరకు కర్నూలు ఎంపీ టికెట్ వస్తుందని ఆశిస్తున్న.

**ప్రశ్న : ప్రస్తుత రాజకీయాలపై మీ అభిప్రాయం?**

నాగరాజు : సంక్షేమం, అభివద్ధిపై ఆలోచించి సరైన నిర్ణయం తీసుకునే వారిని ఎన్నుకుంటే అలాంటివారు రాష్ట్రానికి సరైన న్యాయం చేస్తారు. 2019 ఎన్నికల ముందు వైఎస్ఆర్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి అనేక హామీలు ఇచ్చారు.అయితే జాబ్ క్యాలెండర్ లేదు. దీంతో నిరుద్యోగులు ఉద్యోగాలు లేక తీవ్ర ఆవేదన చెందుతున్నారు.అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే సిపిఎస్ రద్దు చేస్తామని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. అది ఇంతవరకు అమలు చేయలేదు. విద్యా వ్యవస్థ సరిగాలేదు. ఇసుక వ్యాపారం జోరుగా సాగుతోంది. అయితే గహ అవసరాలకు అవసరమైన ఇసుక లభించకపోవడంతో ఆ రంగంపై ఆధారపడిన కార్మికులు అనేకమంది ఉపాధి కోల్పోయారు. వాలంటీర్ వ్యవస్థ సరిగా లేదు. చాలా గ్రామాలలో ఇంతవరకు సచివాలయ భవనాలు నిర్మించలేదు .గహ నిర్మాణరంగం కూడా పూర్తిగా వెనుకబడింది.పేదలకు అందజేసిన ప్లాట్లలో గహాలు నిర్మించలేకపోయారు. టిట్కో గహాల నిర్మాణం పూర్తి చేయలేదు. పూర్తి చేసిన వాటిని పేదలకు పంపిణీ చేయలేదు. అలాగే అనేక రంగాలలో ప్రభుత్వం వెనుకబడింది.అందుకే రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యం.

## ఈగలపెంట జెన్‌కో కాలనీలో భారీ నాగుపాము



శ్రీశైలం,ఆగస్టు 25, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రం టీఎస్ జన్ కో కాలనీలోని ఓ గహంలో భారీ స్థాయిలో ఉన్న నాగుపాము చొరబడింది గహంలో ఉన్న యజమానులు మహిళలు పామును చూసి భయాందోళ నలకు గురయ్యారు శ్రీశైలం మండలంలో నివసిస్తున్న స్నేక్ క్యాచర్ రాజాకు స్థానికులు సమాచారం ఇవ్వడంతో విషయం తెలుసుకున్న రాజా. హుటాహుటిన ఈగలపెంట జన్ కో కాలనీకి చేరు కు ని చాకచక్యంగా నాగుపామును పట్టుకున్నాడు దీనితో టీఎస జన్ కో కాలని వాసులు ఊపిరిపీల్చుకున్నారు మండలంలో ఎక్కడైన విష పూరితమైన పాములు గహాలలోకి వెలితె వెంటనే స్నేక్ క్యాచర్ రాజా. అక్కడకు వెళ్లి పాములను పట్టు కుని దగ్గరలోని అడవిలో విడిచిపెడుతుంటాడు రాజాకు స్థానికులు నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి ఎటువంటి పామునైన చాకచక్యంగా వ్యవహరించి పట్టుకోవడంలో దిట్టా ఇలాగా స్థానికుల సేవలో రాజా కొనసాగుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

## ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలి

- ఏవో కృష్ణారెడ్డి

జూపాడు బంగ్లా, ఆగస్టు 25. (మనం న్యూస్) : జూపాడు బంగ్లా మండలంలో వర్ష బావ పరిస్థితుల వల్ల కేసీ కెనాల్‌కి నీరు సరిగా రానందున వరి పంట సాగు చేయడానికి వీలు లేదు కావున ప్రత్యామ్నాయంగా ఆరు తడి పంటలు చేసు కోమని రైతులందరికీ ఏవో బి కష్ణారెడ్డి తెలియజేయడం జరిగింది వేసిన పంటలు వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు కాపాడుకోవడానికి యూరియా 10 గ్రాములు సున్నా 1లీటర్ నీటికి కలిపిలేక మల్టీకేను గాని పిచికారి చేసుకోవాల్సిందిగా తెలియజేశారు అలాగే పంట నమోదు ప్రక్రియ ప్రారంభమైంది కావున రైతులందరూ తాము వేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలి అని రైతులు వారి వివరాలను తమ గ్రామంలోని రైతు భరోసా కేంద్రముకు వెళ్లి గ్రామ వ్యవసాయ అధికారులకి ఇచ్చి పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు పంట నమోదు చేసుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీఈవోలు ఉన్నారు.

## శ్రీశైలంలో వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

- సామూహిక వరలక్ష్మీవ్రతంలో పాల్గొన్న 1000 మందికిపైగా ముత్తైదువులు
- వ్రతంలో పాల్గొన్నవారందరికీ శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం,అన్న ప్రసాదాల వితరణ



శ్రీశైలం,ఆగస్టు 25. మనం న్యూస్: ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో భాగంగా దేవస్థానం శ్రావణ రెండవ శుక్రవారమైన శుక్రవారం ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలను నిర్వహించింది. ఆలయ ఉత్తరద్వారం ఎదురుగా ఉన్న చంద్రవతి కల్యాణమండపంలో ఈ వ్రతాలను ఏర్పాటు చేయడం జరిగింది. కాగా ఈ వ్రతాలకు కావలసిన పూజాద్రవ్యాలన్నింటినీ దేవస్థానమే సమకూర్చింది. వ్రత కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ముత్తైదువల కోసం వేరు వేరుగా కలశాలను నెలకొల్పి శాస్త్రోక్తంగా ఈ వ్రతం జరిపించబడింది. సంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వ్రతంలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ నిర్వహించబడింది. తరువాత వేదికపై వేంచేబు చేయించిన శ్రీస్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాం. అనంతరం వరలక్ష్మి వ్రతంలో భాగంగా భక్తులందరిచేత విడివిడిగా కలశస్థాపన చేయించి వరలక్ష్మీ దేవివారిని సమంత్రకంగా ఆవహింపచేయడం జరిగింది. తరువాత శ్రీసూక్త విధానంలో వ్రతకల్పపూర్వకంగా వరలక్ష్మీదేవివారికి షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి. అనంతరం ఆలయ అర్చకులు వ్రతకథను పఠించి వ్రత మహిమా విశేషాలను భక్తులకు తెలియజేశారు. నీరాజన మంత్రపుష్పాలను జరిపి వ్రతసమాప్తి చేయబడింది. అదేవిధంగా వ్రతాన్ని జరిపించుకొనే ముత్తైదువులందరికి అమ్మవారి శేషవస్త్రాలుగా రవికవస్త్రం, పూలు, గాజులు, శ్రీశైలప్రభ మాసపత్రిక ప్రసాదాలు అందజేయబడ్డాయి. వ్రతంచేసుకున్న ముత్తైదువులందరికీ వారు ధరించేందుకు వీలుగా శ్రీస్వామిఅమ్మవార్ల కైలాస కంకణాలు కూడా అందజేయడం జరిగింది. వ్రతానంతరం ముత్తైదువులందరికీ ప్రత్యేక క్యూలైన్ ద్వారా స్వామి అమ్మవార్లదర్శనం కల్పించబడింది. దర్శనానంతరం దేవస్థానం అన్నపూర్ణ భవనం నందు ముత్తైదువులందరికీ అన్నప్రసాదాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ ఎస్. లవన్న దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ మన వైదికసంప్రదాయంలో శ్రావణ మాసాన వరలక్ష్మీవ్రతాన్ని ఆచరించడం సంప్రదాయంగా వస్తున్నదని అన్నారు. ఈ శ్రావణమాసం సర్వదేవతా ప్రీతికరంగా చెప్పబడుతోందన్నారు. ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో భాగంగా దేవస్థానం ఈ వరలక్ష్మీవ్రతాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సామూహిక వరలక్ష్మీ వ్రతంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొనడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఈ వ్రతాన్ని స్వయంగా పరమేశ్వరుడే పార్వతీదేవికి తెలియజేసినట్లుగా చెప్పబడుతోందన్నారు.''వర అంటే'' శ్రేష్ఠమైన, ఉన్నతమైన అనే అర్థాలు ఉన్నాయన్నారు. ఈ వరలక్ష్మీ ఆచరణ వలన శ్రేష్ఠమైనవి, ఉన్నతమైనవి మనకు లభిస్తాయి కాబట్టే ఈ వ్రతానికి వరలక్ష్మీ వ్రతం అనే పేరు వచ్చిందని తెలిపారు. వరలక్ష్మీ వ్రత ఆచరణ వలన మనకు సకల సంపదలు లభిస్తాయని తెలిపారు. సాధారణంగా చాలా మంది ధన దాన్యాదులనే సంపద అని అనుకుంటూ వుంటారు. కానీ ఉత్సాహం, ఆనందం, శాంతం, శోభ, ఆరోగ్యం, ఆయువు, కీర్తి, ప్రతిష్ట, శక్తి, సామర్థ్యం మొదలైనవన్నీ సంపదలుగానే చెప్పబడుతున్నాయన్నారు. జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీమల్లికార్జునస్వామివారు మహాశక్తి స్వరూపిణి శ్రీభ్రమరాంబాదేవి వారు స్వయంవ్యక్తంగా వెలసిన శ్రీశైల మహాక్షేత్రంలో వరలక్ష్మీవ్రతాన్ని జరిపించుకునే వారందు కూడా ఎంతో అదష్టవంతులన్నారు. అందరికీ శ్రేయస్సు కలుగుతుందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ భూమండలానికి నాభిస్థానంగా చెప్పబడుతున్న శ్రీశైల మహాక్షేత్రములో ఏ పుణ్యకార్యం చేసినా వెయింతల ఫలితం లభిస్తుందన్నారు. అందుకే ఈ క్షేత్రములో ఆచరించే పూజాదికాలు, జప, ధ్యాన, పారాయణలు మొదలైనవన్నీ కూడా విశేషఫలితాన్నిస్తాయి. ఈ కార్యక్రమములో అర్చకస్వాములు, వేదపండితులు, ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ మేరాజోత్ హనుమంతునాయక్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు మురళీధరరెడ్డి, సహాయ కార్యనిర్వహణాధికారి ఐ.ఎన్.వి. మోహన్, ఎం. హరిదాసు,, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## 29న చెస్ పోటీలు

నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 25. మనం న్యూస్ : నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 29 వ తేదీ ఉదయం 9 గంటల నుండి రామకష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో జిల్లాస్థాయి ఓపెన్ చెస్ పోటీలను నిర్వాహించడం జరుగుతుందనినంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్. జి. రవి కష్ణ,కార్యదర్శి జి. రామసుబ్బారెడ్డి తెలిపారు.12 రకాల వివిధ వయసు కేటగిరీలలో ఈ పోటీలు నిర్వహిస్తారు. వివరాల కోసం ఫోన్ నెంబర్ 9010451585లో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

## ఘనంగా ప్రారంభమైన హ్యాండ్ బాల్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

- పోటీలను ప్రారంభించిన డా.షేక్ మహబూబ్ బాషా



కర్నూలు, ఆగస్టు 25. మనం న్యూస్ : జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఛైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ బాషా అంతర్ పాఠశాలల హ్యాండ్ బాల్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించారు. శుక్రవారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడాకారులు రాణించేందుకు తమ వంతు కషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. తనను క్రీడా సంఘాల మిళితంతో చైర్మన్గా ఒలంపిక్ అసోసియేషన్‌కి ఎన్నుకున్నందుకు సంతోషిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాల ద్వారా క్రీడాకారులకు చెరువులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. గెలుపు ఓటమిలను ఆశించకుండా పాల్గొనడమే ప్రధానంగా తీసుకోవాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. తరం హ్యాండ్ బాల్ వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులను కరచాలరులతో పరిచయం చేసుకొని అభినందనలు తెలిపారు. వెయిట్ లిఫ్టింగ్‌తో రిబ్బన్ కట్‌చేసి పోటీలను లాంచ్ అయినంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడా సంఘ ప్రతినిధులు దాసరి సుధీర్ షేక్షావలి వెయిట్ లిఫ్టింగ్ అధ్యక్షులు తుకారాం వేణుగోపాల్ రాష్ట్ర హ్యాండ్ వాలా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, సంఘం విజయ కుమార్ సాఫ్ట్బాల్ సంఘం గంగాధర్ సీనియర్ పోటీల కోఆర్డినేటర్ సిహెచ్ చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు అనంతరం హ్యాండ్ బాలుతో షేక్ మహబూబ్ బాషా గోల్ వేసి లాంచనంగా పోటీలను ప్రారంభించారు.

## కళాకారుడు దస్తగిరిని పరామర్శించిన హనుమంత రాయ చౌదరి



కల్లూరు, ఆగస్టు 25. (మనం న్యూస్): ప్రముఖ రంగస్థలం కళాకారులు పి. దస్తగిరి అనారోగ్యంతో బాధపడుతూ ఉండటానికి గమనించిన రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి. హనుమంతరాయ చౌదరి కర్నూల్ నగరంలోని బుధవారపేట ఆయన నివాసంలో అనారోగ్యంతో బాధపడుతున్న పి దస్తగిరి ఆయన పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ప్రముఖ రంగస్థలం సీనియర్ కళాకారులు గాన గాంధర్వులు పి. దస్తగిరి అనారోగ్యంలో బిపి గ్యాస్ సంబంధిత బాధతో చికిత్స పొందుతున్నారు. ఈరోజు ఉదయం కర్నూలు నగరం నందలి బుధవార పేటలోని ఆయన నివాసంలో కర్నూలు జిల్లా రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు సయ్యద్ రోషన్ అలీ, సిబి అజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శ పి. హనుమంతరావు చౌదరి, సహాయ కార్యదర్శిబైలుప్పల షఫీయుల్లా వారిని పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. పి. దస్తగిరి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని కర్నూలు కళాకారుల మధ్య మళ్లీ రంగస్థల పద్యాలు ఆలపించాలని ఆశించారు. వారి కుటుంబ సభ్యులకు కర్నూలు జిల్లా రంగస్థల కళాకారులు అన్ని వేళల సహాయ సహకారాలు అందజేస్తామని సయ్యద్ రోషన్ అలీ, సిబి అజయ్ కుమార్, పి. హనుమంతరావు చౌదరి, బైలుప్పల షఫీయుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు గుర్తించిన ఘనత జగనన్నదే

- జగనన్న ఆదేశాల మేరకు నడుచుకుంటాం
- పార్టీ ఆదేశిస్తే ఆలూరు నుండి పోటీకి సిద్ధం
- బరిలో ఎవరన్నా వైకాపా గెలుపే ధ్యేయంగా పని చేస్తాం
- మాజీ జడ్పిటిసి కప్పట్రాళ్ల బొజ్జమ్మ



ఆలూరు, ఆగస్ట్ 25. మనం న్యూస్ : వైకాపా అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశిస్తే ఆలూరు నుండి పోటీకి సిద్ధమని కప్పట్రాళ్ల బొజ్జమ్మ దంపతులు అన్నారు.శుక్రవారం భర్త రామచంద్ర నాయుడుతో కలిసి ఎల్లార్తి దర్గాలో ప్రత్యేక పూజలు చేసుకున్నారు. అనంతరం ఆలూరులో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలను గుర్తించిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. ముఖ్యంగా కర్నూలు జిల్లాలో అధికంగా ఉన్నారని గుర్తించి బిసిలకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తూ బీసీలను ఆదరించి ఉన్నత పదవులు ఆ ప్పజెప్పారన్నారు. పదవులు ఆశించి పార్టీలో చేరలేదని ముఖ్యమంత్రి జగనన్న మరియు పార్టీ పెద్దలు నిర్ణయం మేరకు నడుచుకుంటామన్నారు. రానున్న ఎన్నికల్లో ఆలూరులో వైకాపా గెలుపు తోపాటు జగనన్న ముఖ్యమంత్రి కావడమే ధ్యేయంగా పని చేస్తామన్నారు. ఆలూరు వైకాపాలో ఎటువంటి విభేదాలు,గ్రూపులు లేవని అందరూ కలిసికట్టుగా ఉంటూ పార్టీ గెలుపే ప్రధాన కర్తవ్యంగా ముందు కెళ్తామని తెలిపారు. మాపై నమ్మకంతో ఏ పని చేయాలని ఆదేశించినా పార్టీ బలోపేతానికి కషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల నాయకులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

• భారత చైతన్య యువజన పార్టీ



ఆలూరు, ఆగస్టు 25. మనం న్యూస్: నిరుద్యోగులు భారత చైతన్య యోజన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళా సద్విని చేసుకోవాలని బీసీవై పార్టీ నాయకులు కంది వరుణ్ కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లోని మండల జయంతి ప్రోగ్రాంలో పాల్గొని విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ పోస్టులు భర్తీ చేయకుండా నిరుద్యోగులతో చెలగాటమాడుతున్నారని అన్నారు. ఆలూరు నియోజకవర్గంలో మంత్రి గుమ్మనూరు జయరాం తన తమ్ముళ్లుకు మాత్రమే రాజకీయ ఉపాధి కల్పించి మిగతా వారిని రాజకీయ నిరుద్యోగ మార్చాలని విమర్శించారు. బీసీవై పార్టీ పెట్టిన నెల రోజుల్లోనే బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ రెండు మూడు తేదీలలో విజయవాడ హ్యాపీ రిసార్ట్స్ నందు ఉదయం 9 నుండి 5 గంటల వరకు ఇంటర్వ్యూల నిర్వహించడం జరుగుతుందని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియం చేసుకోవాలని సూచించారు. పదవ తరగతి, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్, నిరుద్యోగులు అర్హులు అన్నారు. స్వాతి నాయకులు గౌతమ్ కష్ణ, వెంకట రాముడు, జెడి రంగస్వామి, పక్కీర, చంద్రశేఖర్, రంగస్వామి ,అక్బర్, బాలచంద్రశేఖర్, రాము, మనోహర్, పాల్గొన్నారు

## వరుణుడి కోసం ముస్లింలు ప్రార్థనలు



ప్యాపిలి, ఆగస్టు 25, మనం న్యూస్ : అన్ని రాష్ట్రాల్లో, జిల్లాల్లో వర్షాలు ఒక మోస్తరుగా పడుతున్నప్పటికీ ఆగస్టు మాసం ఆరంభమై మూడు వారాలు కావస్తున్నా వర్షాలు కురవకపోవడంతో ప్యాపిలి ముస్లింలు బాలికల ఉన్నత పాఠశాలలో ప్రార్థనలు చేశారు. జామియా మసీదు, మౌలానా మహబూబ్ ఖాన్ ఆధ్వరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తాగునీటికి సైతం ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. అల్లా కరుణించి వర్షాలు కురిపిస్తే సమస్త జీవరాశులు సంతోషంగా ఉంటాయన్నారు. వర్షాలు పడితే చెరువులో నిండుతాయన్నారు. చెరువులు నిండితే భూగర్భ జలాలు స్థిరంగా ఉంటాయన్నారు. ఈ ప్రార్థనల్లో జామియా మస్జిద్, గంజిఖానా మస్జిద్, షాదీ ఖానా మస్జిద్,మదీనా హఫ్సమస్జిద్ ముస్లింలు పాల్గొన్నారు.

## పోస్టర్ విడుదల



కర్నూలు,ఆగస్టు 25, మనం న్యూస్ : శుక్రవారం రాష్ట్ర ప్రథమ మహాసభల సందర్భంగా స్థానిక కర్నూలు కలెక్టర్ బంగ్లాలో విశ్రాంత కలెక్టర్ బలరామయ్య చేతులమీదుగా రంగం రాష్ట్ర మహాసభల పోస్టరు విడుదల చేయడం జరిగినది. గత పది సంవత్సరాల నుండి రంగం ప్రజా సంస్కృతిక వేదిక తెలుగు భాషా సంస్కృతులను కాపాడుకునేందుకు తెలుగు జాతీయ అవునత్యాన్ని నిలబెట్టేందుకు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత కోసం పోరాడుతుందన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి సామాజిక రుగ్మతలపై యువతను చైతన్యవంతం చేస్తూ రంగం అనేక కళారూపాలని పాటల్ని సష్టించిందని సభ్యులు చెప్పారు. ఈ యొక్క రంగం ప్రజా సంస్కృతిక వేదిక రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయడం కోసం రాష్ట్రంలో ఉన్నటువంటి ఉమ్మడి 13 జిల్లాల నుండి ప్రతినిధులతో ప్రథమ మహాసభలు రాయలసీమ ముఖద్వారం కర్నూలు జిల్లాలో జరపాలని ఈరోజు ఉదయం బలరామయ్య చేతుల మీదుగా పోస్టరు బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పతి ఓబులయ్య. రవీంద్ర విద్యా సంస్థల అధినేత పుల్లయ్య డాక్టర్ అమరేంద్ర రెడ్డి రాజేంద్ర ప్రసాద్, మోజెస్ రంగం రాష్ట్ర అధ్యక్షులు ఏ. కరుణాకర్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆధార్ అప్డేట్ కేంద్రాలు పెంచాలి

• సీపీఎం నేతల డిమాండ్



ఓర్వకల్లు, ఆగస్టు 25, (మనం న్యూస్): ప్రజల అవసరాలకు అనుగుణంగా మండలంలో ఆధార్ అప్డేట్ కేంద్రాలను పెంచాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాగన్న డిమాండ్ చేశారు. శుక్రవారం ఓర్వకల్లు సచివాలయాన్ని ఆయన సందర్శించి ఆధార్ అప్డేట్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ.. మండలంలో ఆధార్ అప్డేట్ కేంద్రాలు తక్కువగా ఉండటంతో ప్రజలు, విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆధార్ కేంద్రాల వద్ద నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వివిధ గ్రామాల నుంచి విద్యార్థులు, పిల్లలు, వద్దులు తమ పనులు మానుకొని మండల కేంద్రంలోని సచివాలయం వద్దకు వచ్చి, తిండి తిప్పలు మానేసి గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుందన్నారు. ఆధార్ కేంద్రం వద్ద సాయంత్రం వరకు ఓపికతో వేచి ఉన్నా పని జరుగుతుందో లేదో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. దీనికి తోడు విద్యుత్ కోతలతో రోజుకు 20 ఆధార్ అప్డేషన్స్ కూడా కావడంలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆధార్ అప్డేట్ కేంద్రాలను పెంచి విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

# 31లోపు రైతు భరోసా కేంద్రాలు విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు పూర్తి కావాలి

• నిర్దేశించిన గడువులోపు నాడు - నేడు పనులు పూర్తి చేయాలి
• 5-18 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలు పాఠశాలల్లో ఉండాలి
• జిల్లా కలెక్టర్ డా.జి.సృజన







కర్నూలు, ఆగస్టు 25. మనం న్యూస్ : ఈ నెల 31 లోపు రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఇంజనీర్లను జిల్లా కలెక్టర్ డా.జి.సజన ఆదేశించారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, హౌసింగ్, మన బడి-నాడు తదితర అంశాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యత భవన నిర్మాణాల పురోగతిపై కలెక్టర్ మండల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బేస్ మెంట్ స్థాయికి పైన ఉన్న 183 రైతు భరోసా కేంద్రాలు, 179 విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలు ఆగస్టు 31 వ తేదీ లోపు పూర్తయ్యే విధంగా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని కలెక్టర్ పంచాయతీరాజ్ ఇంజనీర్ లను ఆదేశించారు.. ఫ్లోరింగ్, ఎలక్ట్రిక్, పెయింటింగ్, ప్లంబింగ్ తదితర పనులకు సంబంధించి రూపొందించుకున్న ప్రణాళికను సంబంధిత మండలాల ఎంపిడిఓలకు ఇచ్చి, ప్రతి రోజు ప్ర



ణాళిక ప్రకారమే పనులు జరిగే విధంగా చూసుకోవాలని పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్‌లను, ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. అలాగే సెప్టెంబర్ 15 నాటికి 240 సచివాలయ భవనాల నిర్మాణాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. భవన నిర్మాణంలో ఏవైనా స్థానికంగా సమస్యలుఉన్నా, సిమెంట్, స్టీల్, ఇసుక కొరత ఉన్నా తన దష్టికి తీసుకొని వస్తే వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ పేర్కొన్నారు. భవన నిర్మాణాల్లో జాప్యం జరగకుండా ఏజెన్సీలు పని చేసేలా చర్యలు తీసుకోవాలని, లేబర్ తక్కువ ఉన్నచోట లేబర్‌ను మరింత పెంచి పనులలో పురోగతి సాధించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నాడు-నేడుకి సంబంధించి ఎక్స్పెండిచర్ బుక్ చేయడంలో చాలా తక్కువశాతం పురోగతి సాధించారని, అందులో కేగుంద 81 శాతం మాత్రమే పురోగతి సాధించారని, ఎక్స్పెండిచర్ ఎక్కువగా బుక్ చేసి త్వరితగతిన పనులు పూర్తి చేసేలా విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 312 పాఠశాలలలో నిర్మిస్తున్న 1312 అదనపు తరగతి గదుల నిర్మాణాలను సెప్టెంబరు 30వ తేదీ నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న మైనర్, మేజర్ మరమ్మతులు, టాయిలెట్ విత్ రన్నింగ్ వాటర్, టాయిలెట్స్ కు డోర్స్, ఎలక్ట్రిఫికేషన్, త్రాగు నీరు, కిచెన్ షెడ్స్ పనులు ఆగస్టు 31 నాటికి పూర్తి చేసేలా ఎపిఈడబ్ల్యుఐడిసి, సమగ్ర శిక్ష అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ పాఠశాలలో అయినా ఫర్నిచర్ లేకపోతే అవసరమైన ఇండెంట్‌లు పెట్టి పాఠశాలలో ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఎంఈఓలపై ఎంతైనా ఉందన్నారు. మండలానికి ఒక పాఠశాలను ఎంపికచేసి అన్ని వసతులు ఏర్పాటు చేసి ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూలు)గా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియోకు సంబంధించి 5-18 సంవత్సరాల మధ్య ఉన్న ప్రతి పిల్లవాడిని పాఠశాలలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వాలంటీర్ల లాగిన్ లో ఉన్న వివరాలను అప్డేట్ చేసి మెయిన్ స్ట్రీమ్ చేయాలన్నారు. 10వ తరగతి, ఇంటర్‌లో ఫెయిల్ అయిన విద్యార్థులను మరల తిరిగి పాఠశాలల్లో, కళాశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, వారికి అమ్మ ఒడి పథకం వస్తుందనే విషయాన్ని తెలియచేయాలని, ఒక వేళ వారు చేరకపోతే ఓపెన్ స్కూల్‌లోనైనా చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఓపెన్ స్కూల్‌లో చేర్పించడంతో పాటు నైపుణ్య శిక్షణ కేంద్రాలకు వారిని అనుసంధానం చేయాలని ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్‌ని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ఎంఈఓలు పూర్తి స్థాయిలో వాలంటీర్లను సమన్వయం చేసుకొని వంద శాతం గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో పూర్తి చేయాలన్నారు. ఎంఈఓలు వారి పరిధిలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని ఔట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్ లేని గ్రామంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలన్నారు. హౌసింగ్‌కి సంబంధించి ముఖ్యంగా ఆప్షన్-3 కింద ఇళ్ళ నిర్మాణాల పురోగతి తక్కువగా ఉందని, సంబంధిత కాంట్రాక్టర్లతో సమావేశాలు నిర్వహించి పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ (ఇంఛార్జి) పిడి ని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి బుధవారం మండలాల స్పెషల్ ఆఫీసర్లు వారికి కేటాయించిన మండలాలను పర్యటించి ఆప్షన్-3 కాంట్రాక్టర్లతో సమావేశాలు నిర్వహించి పురోగతి సాధించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆగస్టు 30 వ తారీఖున కాకినాడ జిల్లా సామర్లకోట నుండి నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని, ఆ రోజు జిల్లా స్థాయిలో ఓర్వకల్‌లోఉన్న లేఅవుట్ ప్రారంభించుకుంటున్నామని, ఆ లేఅవుట్ లో రోడ్లు, స్ట్రీట్ లైట్లు, ఎంట్రన్స్ ఆర్చి తదితర పనులన్నీ పూర్తి చేయాలన్నారు.. కౌతాళం, ఎమ్మిగనూరు, గోనెగండ్ల, పత్తికొండ, ఓర్వకల్లు, వెల్దుర్తి, కోసిగి, కష్ణగిరి, దేవనకొండ మండలాల్లో పెండింగ్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఉపాధి హామీ లో బాగంగా చెత్త సంపద తయారీ కేంద్రాలకు సంబంధించిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కన్సిస్టెంట్ రిథమ్స్ తనిఖీలో భాగంగా పాఠశాలలను, వసతి గహాలను, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయడంలో పురోగతి సాధించడం లేదని, సంబంధింత వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తనిఖీ చేసి అందులో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్ని మండలాల ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్రహ్మణ్యం, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, ఎస్ఎస్ఏ పిఓ డా.కె.వేణుగోపాల్, జిల్లా విద్యా శాఖధికారి రంగారెడ్డి, హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ మల్లిఖార్జునుడు, హౌసింగ్ (ఇంఛార్జి) పిడి సిద్ధలింగమూర్తి, ఐసిడిఎస్ (ఇంఛార్జి) పిడి వెంకట లక్ష్మమ్మ సంబంధిత శాఖ అధికారులు, ఎంఈఓలు, సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్ హమాలీ కార్మికులతో సంతకాల సేకరణ



కర్నూలు, ఆగస్టు 25, మనం న్యూస్ : కర్నూలు న్యూ సిటీ హమాలీ కార్మికుల ఫెడరేషన్ కమిటీ ఆధ్వర్యంలో మారుతి రైస్ మిల్, రంగ పుల్లారెడ్డి రైస్ మిల్ త్రిబుల్ కే రైస్ మిల్, యునైటెడ్ రైస్ మిల్ హమాలి కార్మికుల చేత సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రైస్ మిల్ యూనియన్ నగర కోశాధికారి .ఉస్మాన్ భాష అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు,న్యూ సిటీ రైస్ మిల్లు హమాలి కార్మిక సంఘం అధ్యక్షులు సి.హెచ్. సాయిబాబాలు రైస్ మిల్ హమాలికార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ హమాలీ కార్మికులు పగలనకారాత్రనకా మూటలు మోస్తూ,చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటూ పిల్లలను చదివించుకుంటూ జీవనం చేస్తున్నారు.పనిప్రదేశంలోసరైన వతులులేక ఏదైనాప్రమాదం జరిగినా, గాయాల పాలైన, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలను పట్టించుకునే నాధుడేలేడు. రోజు మూటలు మోసి,మోకాళ్లు,నడుము, మెడ దగ్గర ఎముకలు అరిగి 50 సంవత్సరాలు వయస్సు రాక ముందే మూటలు మోయలేక పని చేయలేక, అనారోగ్యాల బారినబడి వయస్సు మల్లకముందే ముసలి వాళ్ళవలె ఇంటిదగ్గరే ఉండి కుటుంబానికి భారంగా మారిన పరిస్థితి ఉన్నది. దేశంలో సష్టించబడిన సంపదనంతటిని కూడా కార్మికులు తమ శ్రమ శక్తితో ఒక చోటు నుండి మరొక చోటికి వస్తువులను చేరవేస్తూ దేశ అభివద్ధికి పాటు పడుతున్న హమాలీ కార్మికుల సమస్యలను కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని ప్రభుత్వాలు కార్మికుల కష్టాలు, సంక్షేమం గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ గోడౌన్లను పనికిరాని గోడౌన్లుగా చేసి,ప్రైవేటు గోడౌన్లకు అవకాశంకల్పించి,ప్రభుత్వ గోడౌన్లలో పనిచేసే కార్మికులకు పని లేకుండా చేయాలని దుర్మార్గంగా ఆలోచిస్తోంది. కార్మికులకు రక్షణ కవచంగా ఉన్నటువంటి 44 లేబర్ కోడ్లను కుదించి నాలుగు లేబర్ కోడ్లుగా చేసి యజమానులకు అనుకూలంగా చట్టాలను చేశారు. అందుకనే ఈ ప్రభుత్వాలు కార్మిక అనుకూల ప్రభుత్వాలు కాదు. కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు, ఇవి కార్పొరేట్ అనుకూల ప్రభుత్వాలు కనుక ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా హమాలీ కార్మికులు పోరాటానికి సిద్ధంకావాలి. హమాలీ కార్మికుల సంక్షేమం కోసం సిఐటియు హమాలీ కార్మికుల రాష్ట్ర ఫెడరేషన్ ఏర్పాటు చేసి హమాలీ కార్మికుల హక్కులకై ప్రభుత్వంపైన పోరాటానికి సిద్ధమయ్యింది. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, గుర్తింపు కార్డులు ఇవ్వాలి, ఈ ఎస్ఐ.పిఎఫ్, పెన్షన్, పని భద్రత, బీమా సౌకర్యం,కనీస వేతనం ఇవ్వాలని, 44 లేబర్ కోడ్స్ యధావిధిగా కొనసాగించాలని దశల వారి పోరాటాలకు హమాలీ కార్మికఫెడరేషన్ పిలుపునిచ్చింది. హమాలీ కార్మికులచేత సంతకాల సేకరించిలకు, ఎంపీలకు, మంత్రులకు, హమాలీకార్మికుల డిమాండ్లతోకూడిన వినతి పత్రాలు ఇవ్వాలని, ఈదశలవారిపోరాటంలో రైస్ మిల్లుహమాలీకార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనివిజయవంతం చేయాలని, ఈ ప్రభుత్వం దిగివచ్చి హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామనేంతవరకు మనపోరాటం కొనసాగుతుందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లు హమాలీ కార్మికుల మేస్త్రీలు కే.శేఖర్ కే. సుంకన్న కే. హనుమంతు, ఎర్రమల, మద్దిలేటి మొదలగు వారు పాల్గొన్నారు.

## ఎస్సై నియామక దేహధారుడ్య పరీక్షలు ప్రారంభం

• జెండా ఊపి ప్రారంభించిన కర్నూలు రేంజ్ డిఐజి ఎస్ సెంథిల్ కుమార్ జిల్లా ఎస్పీ జి.కష్ణకాంత్



కర్నూలు క్రైం, ఆగస్టు 25, మనం న్యూస్ : పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా రాయలసీమ జోన్‌కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు శుక్రవారం నుండి కర్నూలు 2 వ బెటా లియన్‌లో దేహదారుడ్య పరీక్షలు మొదటి రోజు ప్రారం భమయ్యాయి. ఈ సంధర్బంగా కర్నూలు 2 వ బె టాలియన్‌లో కర్నూలు రేంజ్ డిఐజి శ్రీ ఎస్. సెంథిల్ కుమార్ ఐపియస్ జిల్లా ఎస్పీ జి. కష్ణకాంత్ ఐపియస్ దేహాదారుడ్య సామర్థ్య పరీక్షలను ప ర్యవేక్షిస్తున్నారు. ఈ సం ధర్బంగా కర్నూలు రేంజ్ డిఐజి గారు మీడియాతో మాట్లాడుతూ. ఎస్సై ప్రిలిమినరీ పరీక్షను పూర్తి చేసిన అభ్యర్థులకు ఫిజికల్ మెజర్ మెంట్, ఫిజికల్ ఎఫిషియన్స్ టెస్టులు ప్రారంభమయ్యాయి. రాయలసీమ రేం జ్ పరిదిలో 16 వేల 108 మంది అభ్యర్దులు పాల్గొం టున్నారు. (14,011 మంది పురుషులు, 2, 097 మంది మహిళ అభ్య ర్థులు) ప్రతి రోజు 8 వందల మందిఅభ్యర్థులు దేహ దారుడ్య పరీక్షలలో పాల్గొంటారని, పోలీ సు రిక్రూట్ మెంట్ బోర్డు ఆదేశాలు జారీ చేసింద న్నారు. రోజూ ఉద యం 5 గంటల నుండి దేహదారుడ్యల పరీక్షల ప్రక్రి య ప్రారంభం అవు తుందన్నారు. అన్ని ఏర్పాట్లను సిద్ధంగా ఉంచామ న్నారు. ప్రతి రోజు అభ్యర్థులకు మొదటగా సర్టిఫికెట్స్ పరిశీలన చేస్తార న్నారు. ఎత్తు, చాతీ వంటి ఫిజికల్ మెజర్ మెంట్స్ చేస్తారన్నారు. తర్వాత బయోమెట్రిక్ తీసుకుంటారన్నారు. దేహదారుడ్య పరీక్షలలో భాగంగా 16 00 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహిస్తా రన్నారు. మధ్యాహ్నం 12 నుండి 3 గంటల వరకు విరామ సమయం ఉంటుంది. దేహ దారు ఢ్య పరీక్షల దగ్గర ఎక్కడ కూడా ఏలాంటి ఆరో పణలు, పొరపాట్లకు తా వు లేకుండా ఆధునిక ఆర్ఎఫ్ఐడి కంప్యూటరైజ్డ్ టెక్నాలజితో పకడ్బందీ ఏర్పాట్లు చేసామన్నారు. డిజిటల్‌గా, పారద ర్శకంగా ఈ వెంట్స్ నిర్వహి స్తున్నామన్నారు. ఎస్సై అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేస్తామంటూ దళారుల మాటలు నమ్మవద్దని, ప్రలోభాలకు గురికావద్దని విజ్ఞప్తి చేశా రు. ఆగష్టు 25 వ తేది నుండి సెప్టెంబర్ 20 వ తేది వరకు ఈ వెంట్స్ జరుగుతాయని తెలిపారు. సమస్యల పై అప్పీల్ చేసుకునే వారు రిక్వె జేసేన్ రాసి ఇచ్చి, సర్టిఫికెట్ వెరిఫికెషన్ లో ఏదైనా లోపాలు ఉంటే సెప్టంబర్ 21 వ తేదిన అప్పీలుకు రావలని తెలిపారు. రాయలసీమ రేం జ్ పరిధిలో కర్నూలు జిల్లా ఎస్పీతో పాటు ఇతర జిల్లాల ఎస్పీల సహా కారంతో 300 మంది పోలీసు సిబ్బంది రోజు ఉదయం 4 గంటల నుండి దేహదారుడ్యల ప్రక్రియ దగ్గర విధులు నిర్వహిస్తున్నార న్నారు. పకడ్బందీగా పని చేయాలని బ్రీఫింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. పరుగు పందెంలో పాల్గొనే అభ్యర్థులకు అత్యవసర పరిస్థితులలో ఏదైనా జరిగితే అంబులెన్స్, డాక్టర్స్ వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు చె ప్పారు. దేహాదారుడ్య పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వెరిఫికేషన్ కో సం ఖచ్చితంగా ఒరిజినల్ ధువపత్రాలతో హాజరు కావాలని, లేటెస్ట్ కుల దవీకరణ సర్టిఫికెట్, క్రిమిలేయర్ సర్టిఫికెట్ తీసుకురావాలన్నారు. వాటి తో పాటు ఆధార్, అడ్మిట్ కార్డు, స్టడీ, మార్కులిస్టులు, అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ సర్టిఫికెట్లు ( గెజిటెడ్ సంతకం) తప్పని సరిగా తీసుకుని రావలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడి షనల్ ఎస్పీ జి.నాగబాబు, డిస్పీలు, డిపిఓ ఏవో సురేష్ బాబు, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు ఉన్నారు.

## పెద్దమ్మవ్వ 13వ వార్షికోత్సవ ఉత్సవాలు



పత్తికొండ. ఆగస్టు 25, మనం న్యూస్: పత్తి కొండ పటణంలోని ఉప్పర వారి కట్ట దగ్గర వెలసిన పెద్దమ్మవ్వ 13వ వార్షికోత్సవాలను ఈనెల 27వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నా మని ఆలయ నిర్వాహకులు భాస్కర్, నర సింహమూర్తి, రవి, వెంకటేష్ తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ 13వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం పెద్దమ్మవ్వకు గణపతి పూజ, పంచామతాభిషేకాలు అంటే పూజా కార్యక్ర మాలు ఉంటాయని తెలిపారు.మధ్యా హ్నం ఒంటిగంటకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని వివరించారు. కావున భక్తులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

## పురుగు మందుల అమ్మకాలు నిలిపివేత



మహానంది, ఆగస్టు 25. మనం న్యూస్: మహానంది మం డలం గాజుల పల్లె గ్రామంలోని దీప్తి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, గఫారియా పెస్టిసైడ్స్ ఎరువులు, పురుగు మందుల దుకా ణాలను మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి శుక్ర వారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో కొన్ని రసాయన పురుగు మందులకు సంబంధించి అనుమతులు లేనందున, ఒక్క లక్ష 11 వేల 245 రూపాయలు విలువ చేసే రసాయనిక పురుగు మందుల అమ్మకాలను నిలుపుదల చేశారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేని ఎరువులు మరి యు పురుగు మందులను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించడం జరిగినది. ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు ఖచ్చితంగా బిల్లులు ఫారం ఎంలో ఇవ్వాలని అదేవిధం గా బిల్లులో రైతుల సంతకాలు తీసుకోవాలని డీలర్లను హెచ్చ రించడం జరిగినది. అలాగే ఎరువుల కత్రిమ కొరత సష్టించి గరి ష్ట చిల్లర ధర కంటే అధికముగా అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడమైనది. రైతులు ఎరువ ులు లేదా పురుగు మందులు తీసుకున్నప్పుడు తప్పకుండా బిల్లు లో సంతకము చేసి బిల్లులు తప్పకుండా తీసుకోవాలని కోరారు.

# ఆ ముగ్గురిపై కన్నేసిన ముంబై ఇండియన్స్



హైదరాబాద్: ఐపీఎల్ 2024 సీజన్ కోసం ముంబై ఇండియన్స్ సమాయత్తమవుతోంది. ఇప్పటికే టీమ్ ప్రక్షాళనను ప్రారంభించిన ముంబై ఫ్రాంచైజీ.. ఈ ఏడాది డిసెంబర్లో జరగనున్న ఐపీఎల్ 2024 మినీ వేలం కోసం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది.పేస్ బౌలింగ్ కోచ్గా లసిత్ మలింగాను నియమించుకున్న ముంబై ఇండియన్స్.. రిలీజ్ చేసే ఆటగాళ్లతో ఓ జాబితాను కూడా సిద్ధం చేసింది.ఐపీఎల్ 2023 సీజన్లో అద్భుత ప్రదర్శనతో ప్లే ఆఫ్స్ చేరిన ముంబై ఇండియన్స్ క్వాలిఫయర్-2లో ఓడి తృటిలో టైటిల్ చేజార్చుకుంది. బౌలింగ్ విభాగం బలహీనంగా ఉండటం ఆ జట్టు కొంపముంచింది. ఈ క్రమంలోనే ఆ విభాగాన్ని పటిష్టం చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేసింది. వెటరన్ స్పిన్నర్ పియూష్ చావ్లాతో పాటు యువ స్పిన్నర్ హృతిక్ షోకీన్, అర్షద్ ఖాన్, క్రిస్ జోర్డాన్లను వదులుకునేందుకు సిద్ధమైంది. భారీ ధరకు కొనుగోలు చేసిన జోఫ్రా ఆర్చర్.. మునపటిలా బౌలింగ్ చేయకపోవడంతో అతన్ని కూడా వదులుకునేందుకు సిద్ధమైంది. బుమ్రా రీఎంట్రీ ఇవ్వడంతో ఆర్చర్ను వదులు కోవాలనుకుంటోంది.డిసెంబర్లో జరిగే ఐపీఎల్ మినీ వేలంలో ఓ ముగ్గురి ఆటగాళ్లను ముంబై ఇండియన్స్ టార్గెట్గా పెట్టుకుంది. స్పిన్ విభాగాన్ని పటిష్టం చేసేందుకు రవి బిష్ణోయ్ను తీసుకోవాలనుకుంటోంది. అతనితో పాటు క్రిస్ వోక్స్, హర్షల్ పటేల్ల కోసం ముంబై ఫ్రాంచైజీ ప్రయత్నాలను మొదలు పెట్టింది. లక్నో సూపర్ జెయింట్స్కు ఆడుతున్న రవి బిష్ణోయ్.. ఆ జట్టుకు గుడ్బై చెప్పే యోచనలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి.

## అత్యంత వేగంగా 5 సెంచరీలు..

### అరుదైన క్లబ్లో ఆఫ్ఘనిస్థాన్ ఓపెనర్

అఫ్ఘనిస్థాన్ స్టార్ ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ అరుదైన ఫీట్ సాధించాడు. వన్డేల్లో తక్కువ ఇన్నింగ్స్లో ఐదు శతకాలు బాదిన మూడో క్రికెటర్గా గుర్బాజ్ రికార్డు సృష్టించాడు. పాకిస్థాన్పై రెండో వన్డేలో వీరోచిత సెంచరీ బాదిన అతను ఐదో సెంచరీ ఖాతాలో వేసుకున్నాడు. దాంతో, పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజాంను వెనక్కి నెట్టేశాడు. విధ్వంసక ఓపెనర్ అయిన గుర్బాజ్ 19 ఇన్నింగ్స్ల్లోనే 5 సెంచరీలు బాదాడు. ప్రపంచంలోనే గొప్ప బ్యాటర్ అయిన బాబర్కు మాత్రం ఐదు శతకాలకు 25 ఇన్నింగ్స్ పట్టింది.అత్యంత వేగంగా ఐదు సెంచరీలు కొట్టిన ఆటగాళ్ల జాబితాలో క్వింటన్ డికాక్ టాప్లో ఉన్నాడు. ఈ దక్షిణాఫ్రికా ఓపెనర్ 19 ఇన్నింగ్స్లోనే ఈ ఘనత సాధించాడు.




# తొలి ప్రయత్నంలోనే 88.77 మీటర్లు..

## ప్రపంచ అథ్లెటిక్స్ ఫైనల్కు నీరజ్ చోప్రా..

### పారిస్ ఒలింపిక్స్కూ అర్హత

భారత జావెలిన్ త్రో సంచలనం నీరజ్ చోప్రా అదిరిపోయే ప్రదర్శన చేశాడు. హంగేరీ వేదికగా జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ క్వాలిఫయర్స్ తొలి ప్రయత్నంలోనే ఈ సీజన్ అత్యుత్తమ ప్రదర్శనతో ఫైనల్కు దూసుకెళ్లాడు. క్వాలిఫైయింగ్ గ్రూప్-ఏలో పోటీపడిన నీరజ్ చోప్రా 88.77 మీటర్లు విసిరాడు. దీంతో ఫైనల్కు కటాఫ్ మార్క్ 83 మీటర్లను అధిగమించడంతో ఫైనల్కు చేరాడు. అలాగే ప్రపంచ అథ్లెటిక్స్ ఫైనల్కు చేరుకోవడంతో పారిస్ ఒలింపిక్స్కూ అర్హత సాధించాడు. మరో జావెలిన్ త్రో అథ్లెట్ మను తొలి రౌండ్లో 78.10 మీటర్లు విసరగా.. రెండో ప్రయత్నంలో 81.31 మీటర్లు విసిరాడు. ఇక మూడో ప్రయత్నంలో 72.40 మీటర్లకు తగ్గిపోయాడు. అయితే గ్రూప్ - అ నుంచి నీరజ్ క్వాలిఫై కాగా.. జర్మనీకి చెందిన జులియన్ వెబర్ (82.39 మీటర్లు), మను (81.31 మీటర్లు) తర్వాతి స్థానాల్లో నిలిచారు. గ్రూప్ - ఆ నుంచి పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్ అగ్రస్థానంతో అర్హత సాధించాడు. అతడు 86.79 మీటర్లు దూరం విసిరాడు. ఆదివారం ప్రపంచ ఛాంపియన్షిప్ ఫైనల్ జరగనుంది. మొత్తం 12 మంది పోటీపడనున్నారు. వీరిలో ముగ్గురు భారతీయులు ఉండటం విశేషం. ఆదివారం జరగనున్న ఫైనల్లో హెలాండర్, వాద్లెచ్, డేవిడ్ వాగ్నెర్, నీరజ్ చోప్రా, ఆడ్రియన్ మార్డరె, ఇహాబ్ అబ్దల్రహ్మాన్, అర్షద్ నదీమ్, డీపీ మను, ఎడిస్ మటుసెవిస్, వెబర్, కిషోర్ జెనా, హెర్మన్ పోటీ పడనున్నారు. నీరజ్ చోప్రాకు వాద్లెచ్, వెబర్, అర్షద్ నదీమ్ నుంచి తీవ్ర పోటీ ఉండనుంది.




# విరాట్ కోహ్లీకి వార్నింగ్ ఇచ్చిన బీసీసీఐ!

న్యూఢిల్లీ: టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) కన్నెర్ర చేసింది. యో యో టెస్ట్ వివరాలను సోషల్ మీడియా వేదికగా పంచుకోవడం సరికాదని పేర్కొంది. ఈ మేరకు అధికారిక ప్రకటన చేయకపోయినా.. ఆటగాళ్లకు స్వీట్ వార్నింగ్ ఇచ్చినట్లు బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. ఆసియా కప్ 2023 ప్రిపరేషన్లో భాగంగా జట్టులోకి ఎంపికైన వారి కోసం బీసీసీఐ యో-యో టెస్టును నిర్వహించింది. తప్పనిసరి కాకపోయినా ప్రతీ ఒక్కరూ హాజరు కావాలని పేర్కొంది. ఇప్పటికే విరాట్ కోహ్లీ సహా పలువురు ఆటగాళ్లకు యోయో టెస్టు ముగిసింది. ఇక విరాట్ కోహ్లీ తన టెస్టు స్కోరును సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నాడు. యో-యో టెస్టులో 17.2 స్కోరు వచ్చినట్లు తెలిపాడు. బీసీసీఐ కనీస స్కోర్ 16.5. విరాట్ కోహ్లీ చేరుకున్నప్పటికీ.. కొందరు ఆ మార్కు తాకలేదని ప్రచారం జరిగింది. దీంతో సోషల్ మీడియాలో కొత్త చర్చకు తెర లేస్తుందేమోనని భావించిన బీసీసీఐ.. ఆటగాళ్లకు కీలక సూచనలు చేసింది. ఎవరూ సోషల్ మీడియా వేదికగా యో-యో టెస్టు రిజల్ట్ను పంచుకోవద్దని హెచ్చరించింది.'సోషల్ మీడియా వేదికగా ఇలాంటి అధికారిక రహస్య విషయాలను వెల్లడించవద్దు. తమ శిక్షణ సందర్భంగా దిగిన ఫొటోలను కొందరు ఆటగాళ్లు అభిమానులతో పంచుకుంటున్నారు. అదేవిధంగా టెస్టుల స్కోరుకు సంబంధించిన విషయాలను కూడా పంచుకుంటున్నారు. ఇది బీసీసీఐ కాంట్రాక్ట్ క్లాజ్ ధిక్కరణ కిందకు వస్తుంది.ఇలాంటివి చేయ వద్దని మౌఖింగా ఆదేశాలు ఇచ్చాం'అని బీసీసీఐ అధికారి ఒకరు వెల్లడించారు. ఆసియా కప్ ఆగస్టు 30 నుంచి ప్రారంభం కానుండగా.. టీమిండియా తమ తొలి మ్యాచ్ను సెప్టెంబర్ 2న పాకిస్థాన్తో ఆడనుంది. బెంగళూరు వేదికగా టీమిండియా ప్రాక్టీస్ క్యాంప్ ప్రారంభించింది.



## మనం సినిమా

manamcinema

# ఆదాశర్మ పెళ్లి చేసుకోడానికి అలాంటోడే కావాలట.. ఎక్కడ దొరుకుతాడో?



ఆదా శర్మ ఈ ఏడాది దీ కేరళ స్టోరీ అనే సినిమా చేసి సూపర్ హిట్ అందుకుంది. నిజానికి ఆమె కెరీర్ విషయానికి వస్తే ముందుగా బాలీవుడ్ లో మొదటి సినిమా చేసినా ఆ తర్వాత హార్ట్ ఎటాక్ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయింది. నిజానికి ఆ సినిమా పెద్దగా ఆడకపోవడంతో ఈ భామ అందంగానే ఉన్నా పెద్దగా అవకాశాలు రాలేదు. ఆ తరువాత వచ్చిన అవకాశాల మేరకు ఆమె చేసుకుంటూ వెళ్లినా ఆమెకు స్టార్ డమ్ రాలేదు. అంతే కాదు ఎక్కువ సెకండ్ హీరోయిన్ పాత్రలు వచ్చినా వెనుకాడకుండా సన్నాఫ్ సత్యమూర్తి, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్, క్షణం లాంటి సినిమాల్లో సెకండ్ హీరోయిన్ గా చేసింది. ఈ మధ్య సోషల్ మీడియాలో ఇక తనకు సంబంధించిన ఫోటోలు, ఇంట్రెస్టింగ్ విడియోలు, సినిమా అప్డేట్స్ తో నింపేస్తుంది ఆమె. ఈ క్రమంలో ఏ మాత్రం ఖాళీ సమయం దొరికినా అభిమానులతో చిట్ చాట్ చేయడానికి కూడా ట్రై చేస్తోంది. అయితే తాజాగా అదా శర్మ కొన్ని క్యూట్ ఫోటోలను షేర్ చేసుకుంది. ఈ ఫోటోల మీద చాలా మంది లైకుల వర్షం కురిపిస్తుంటే.. మరికొందరు సూపర్, హాట్ అని అంటూ రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ క్రమంలో ఒక నెటిజన్ మీరు ఎటువంటి అబ్బాయి కావాలి అనుకుంటున్నారు..? అంటూ పెళ్లి ప్రస్తావన తీసుకు వస్తే ఆదా శర్మ వింత సమాధానంతో అతని నోరు మూయించింది. అతనికి నాలుగు కాళ్లు ఒక తోక ఉంటే బాగుంటుంది, అలాంటి అబ్బాయే నాకు కావాలి అంటూ ఆమె ఆన్సర్ చేసింది. ఇక ఈ క్రమంలో ఆమె చేసిన కామెంట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది.

# చీరకట్టులో కంగనా రనౌత్ సందడి..

## చంద్రముఖి 2 ప్రమోషనల్ స్టిల్స్ వైరల్

తెలుగు, తమిళ ప్రేక్షకులకు యాక్టర్గా, కొరియోగ్రాఫర్గా సుపరిచితుడైన రాఘవా లారెన్స్ , పాపులర్ డైరెక్టర్ పీ వాసు కాంబినేషన్లో వస్తున్న చంద్రముఖి 2 . బాలీవుడ్ భామ కంగనా రనౌత్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ మూవీ ఆడియో-టీజర్ లాంఛ్ ఈవెంట్ ఇవాళ సాయంత్రం 6 గంటల నుంచి చెన్నై జెప్పియార్ ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్లో జరుగనుంది. ఈ సందర్భంగా ప్రమోషనల్ ఈవెంట్లో చీరకట్టులో సందడి చేసింది కంగనా రనౌత్.పీ వాసు, కీరవాణి, లారెన్స్, కంగనా రనౌత్ స్టిల్స్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవతున్నాయి. ఈ చిత్రం నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ సింగిల్ స్వాగతాంజలి, సెకండ్ సింగిల్ కొటఁజీఛ్ఛి పాటలకు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రానికి గోల్డెన్ గ్లోబ్ అవార్డు విన్నర్, లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. చంద్రముఖికి సీక్వెల్గా వస్తోన్న ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్తో తెరకెక్కిస్తోంది. చంద్రముఖి 2 చిత్రం నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన పోస్టర్లు, టైటిల్ లుక్ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. సుబాస్కరన్ సమర్పణలో నిర్మిస్తున్న చంద్రముఖి 2లో లెజెండరీ కమెడియన్ వడివేలు కీ రోల్లో నటిస్తున్నాడు. చంద్రముఖి 2 సెప్టెంబర్ 15న తమిళంతోపాటు తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో గ్రాండ్గా విడుదల కానుంది.




# ప్రజెంట్ పవన్కల్యాణ్.. నెక్ట్స్ విజయ్తో..

## ప్రియాంకా అరుళ్ మోహన్ చాలా బిజీ

ప్రస్తుతం ఇండస్ట్రీ సర్కిల్ను రౌండప్ చేస్తున్న భామ ఎవరంటే వెంటనే చెప్పే పేరు కోలీవుడ్ బ్యూటీ ప్రియాంకా అరుళ్ మోహన్. బ్యాక్ టు బ్యాక్ భారీ సినిమాల్లో నటిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఈ భామ తెలుగు, తమిళ చిత్రాలతో ఫుల్ బిజీగా మారిపోయింది. తెలుగులో పవన్ కల్యాణ్ టైటిల్ రోల్లో నటిస్తోన్న భారీ ప్రాజెక్ట్ ఓజీ ఫీ మేల్ లీడ్ రోల్లో కనిపించనుంది. ఇక కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటిస్తోన్న కెప్టెన్ మిల్లర్లో కీలక పాత్రలో నటిస్తోంది. ఈ రెండు చిత్రాలు షూటింగ్ దశలో ఉన్నాయి. ఇప్పటివరకు గ్లామరస్ రోల్స్కే పరిమితమైన ప్రియాంకా మోహన్ ఈ సారి రూటు మార్చేసింది. కెప్టెన్ మిల్లర్ చిత్రంలో లేడీ మిల్లర్గా పిస్తోల్ చేత బట్టి తిరుగుబాటు చేస్తున్న స్టిల్స్ ఇప్పటికే సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. ప్రియాంక లుక్ చూసి స్టన్ అవుతున్నారు అభిమానులు, ఫాలోవర్లు. ఈ చిత్రం డిసెంబర్ 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్గా విడుదల కానుంది. ప్రియాంకా మోహన్ మరోవైపు కస్టడీ ఫేం వెంకట్ ప్రభు డైరెక్షన్లో వస్తున్న దళపతి 68లో కూడా హీరోయిన్గా నటిస్తోంది. ఈ బ్యూటీ నెకట్స్ జాయిన్ అవబోయే ప్రాజెక్ట్ ఇదేనంటూ ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్లో ఓ వార్త హల్ చల్ చేస్తోంది. పక్కా పొలిటికల్ జోనర్లో రాబోతున్న ఈ మూవీలో సీనియర్ హీరోయిన్ జ్యోతిక మరో ఫీ మేల్ లీడ్రోల్లో కనిపించనుంది. తెలుగులో గ్యాంగ్ లీడర్ సినిమాతో ఆడియెన్సును పలకరించిన ప్రియాంకా మోహన్.. ఆ తర్వాత డాక్టర్, డాన్ చిత్రాల్లో మెరిసింది. ఈ రెండు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మికస్డ్ టాక్ తెచ్చుకున్నాయి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidu pet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.